ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
బుధవారం 8 జులై 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

## నకిలీ విత్తనాల అక్రమ రవాణా నియంత్రించేందుకు పోలీస్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు...

### – జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే...



సిరిసిల్ల టౌన్ జులై 07(ప్రజాజ్యోతి): నకిలీ విత్తనాలను విక్రయించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని, తరచూ ఇటువంటి కేసుల్లో పట్టుబడే వారిపై పీడీ యాక్ట్ అమలు చేస్తామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే మంగళవారం రోజున సిఐ శ్రీనివాస్, పోలీసు సిబ్బంది, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ టీమ్ లు ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా



- బస్సు కోసం మోడల్ స్కూల్ విద్యార్థుల నరక యాతన.....
- గంటల తరబడి బస్సు కోసం నిరీక్షణ
- ఇంటికి చేరేసరికి రాత్రి... ఆందోళనలో తల్లిదండ్రులు
- బాలికల భద్రతపై పెరుగుతున్న ఆందోళనలు...
- ఫిర్యాదులు చేసినా స్పందించని ఆర్టీసీ అధికారులు...
- విద్యార్థుల చదువుపై తీవ్ర ప్రభావం....
- రవాణా సమస్యతో మానసిక ఒత్తిడికి గురవుతున్న విద్యార్థులు...
- ప్రత్యేక బస్సు ఉన్న ఫలితం శూన్యం...
- ప్రజాప్రతినిధులు స్పందించాలని విజ్ఞప్తి...
- ప్రతిరోజూ ఇదే పరిస్థితి... పరిష్కారం ఎప్పుడు?

## బస్సు టైం కి రాదు
# విద్యార్థులు టైం కి ఇంటికి పోరు



రామడుగు, జూలై (07) ప్రజా జ్యోతి:
రామడుగు మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు ప్రతిరోజూ ఆర్టీసీ బస్సు కోసం గంటల తరబడి నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొంది. పాఠశాల ముగిసిన అనంతరం విద్యార్థులను వారి గ్రామాలకు తీసుకెళ్లాల్సిన ఆర్టీసీ బస్సు సమయానికి రాకపోవడంతో విద్యార్థులు సాయంత్రం నుంచి రాత్రివరకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు కోసం వేచి ఉండాల్సి వస్తోందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో సాయంత్రం తరగతులు ముగిసిన తరువాత బస్సు కోసం గంటల పాటు ఎదురుచూడాల్సి రావడంతో విద్యార్థులుల



## స్త్రీనిధి రుణాల పంపిణీ, రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలి:

– జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
–మన స్త్రీనిధి యాప్ వినియోగాన్ని విస్తృతం చేయాలి
–రుణాల దుర్వినియోగం,
మోసాలపై కఠిన చర్యలు తీసుకోవాలి
గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు,
మండల ఏపీఎంలతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్

## ఎస్ఐఆర్ సర్వే ప్రక్రియను మరింత వేగవంతంగానిర్వహించాలి



కరీంనగర్ కార్పొరేషన్, జులై 7(ప్రజా జ్యోతి ):-నగర వ్యాప్త ంగా కొనసా గుతున్న 'ఎస్ఐఆర్ సర్వే ప్రక్ర యను మరింత వేగవం తం గా పకడ్బ ందీగా చేపట్టాలని నగరపాలక సంస్థ కమీషనర్ ( ఈఆర్ఓ) ప్రఫుల్ దేశా య్ ఆదేశించారు. మంగళవారం కరీంనగర్ కల ెక్టరేట్

## రామగుండంలో ప్రతి నిరుపేదకు పక్కా ఇల్లు

: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
...ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన రెండు రోజుల్లో పూర్తి చేయాలి
...గుడిసె రహిత నగరమే లక్ష్యంగా అధికారులకు దిశానిర్దేశం



# డబుల్ మర్డర్ కేసులో కోర్టు సంచలన తీర్పు

-నిందితుడికి జీవిత ఖైదు(యావజ్జీవ కారాగార శిక్ష.)

-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.



గంభీరావుపేట జూలై 7 (ప్రజా జ్యోతి): గంబిరావుపేట పోలీస్ స్టేషన్ లో నమోదైన రెండు హత్య కేసులో నిందుతుడికి యావజ్జీవకారాగార (జీవితఖైదు) శిక్ష, విధించినట్లు మంగళవారం రోజున సిరిసిల్ల జిల్లా ప్రధాననాయమూర్తి నీరజ కీలక తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. -నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను, కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ మహేష్.బి. గితే అభినందించారు. గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన వంగ సందీప్ రెడ్డి కి మరియు బీనబోయిన దేవయ్య కి మధ్య భూ వివాదాలు కలవు. అట్టి భూమి విషయంలో తరచు గొడవలు అవుతున్న నేపథ్యంలో సందీప్ రెడ్డి, బీనబోయిన దేవయ్యను ఎలాగైన చంపాలనే ఉద్దేశ్యంతో తేదీ 17.03.2018 నాడు దేవయ్య కుటుంబ వేడుక హాజరు అయిన సమయంలో సందీప్ రెడ్డి చాటుగా వచ్చి దేవయ్యపై కత్తితో దాడి చెయగా దేవయ్య మరణించాగా, దేవయ్య తండ్రి అయిన బీనబోయిన సిద్ధిరాములు గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చెయ్యగా గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో అపట్టి సి.ఐ బన్సిలాల్ కేసు నమోదు చేసి ధార్యప్తు అనంతరం నిందితుడు వంగా సందీప్ రెడ్డి ని రిమాండ్ కి తరలించి కోర్టులో చార్జిషీట్ ఫైల్ చెయడం జరిగింధి. గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన వంగ సందీప్ రెడ్డి కి మరియు కామారెడ్డి కి చెందిన మాన్నె నరసింహులూ కి మధ్య భూ వివాదాలు కలవు. అట్టి భూమి విషయంలో తరచు గోడవలు అవుతున్న నేపథ్యంలో సందీప్ రెడ్డి ఎలాగైనా నర్సింహులను చంపాలనే ఉద్దేశ్యంతో తేదీ 31.07.2022 నాడు నర్సింలూ మరియు అతని స్నేహితులు కలిసి పార్టీ చేసుకుంటున్న సమయంలో సందీప్ రెడ్డి వచ్చి నర్సింహులుపై గొడ్డలితో దాడి చెయగా నర్సింహులు అక్కడికక్కడే మరణించాగా నర్సింహులు అన్న కొడుకు అయిన మన్నె రాజు గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చెయ్యగా గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో అపట్టి సిఐ మొగిలి కేసు నమోదు చేసి ధార్యప్తు అనంతరం నిందితుడు సందీప్ రెడ్డి ని రిమాండ్ కి తరలించి కోర్టులో చార్జిషీట్ ఫైల్ చెయడం జరిగింధి అని. కోర్టు విచారణలో భాగంగా పై రెండు హత్య కేసుల విచారణ దశలో అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో కోర్ట్ మానిటరింగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడు, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, అప్పటి మరియు ప్రస్తుత సి.ఐ లు మొగిలి, బన్సీలాల్, వెంకటేష్, గంభీరావుపేట్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్ ఆధ్వర్యంలో 20 మంది సాక్షులను ప్రవేశ పెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున అప్పటి పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంటా శ్రీనివాస్ వాదించగా, శాస్త్రియ, సాంకేతిక సాక్ష్యలను పరిశీలిశీచిన తరువాత జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిందితుడైన సందీప్ రెడ్డి కి రెండు కేసులలో జీవిత ఖైదు(యావజ్జీవ కారాగార శిక్ష) విధిస్తు సంచలన తీర్పు వెల్లడించారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్షనుండి తప్పించుకోలేరని, శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని జిల్లా ఎస్పీ తెలిపారు.. పై కేసుల్లో నిందితులకు శిక్ష పడటంలో కృషి చేసిన అదనపు ఎస్పీ చంద్రయ్య, అప్పటి పీపీ పెంట శ్రీనివాస్, ప్రస్తుత డిఎస్పీ నాగేంద్రచారి, అప్పటి మరియు ప్రస్తుత సి.ఐ లు మొగిలి, బన్సీలాల్, వెంకటేష్, కోర్ట్ మానిటరింగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడు, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, గంభీరావుపేట్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# వేములవాడరాజన్నదర్శనం శ్రావణమాసంలోతిరిగిప్రారంభించాలి



వేములవాడ, జులై, 7: ప్రజాజ్యోతి. వేములవాడ పట్టణం లోని స్థానిక శ్రీనివాస కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ దక్షిణ కాశీ వేములవాడ రాజన్న ఆలయ నియామకాలపై గత రెండు రోజుల నుంచి వస్తున్న కథనాలు చూస్తున్నాం ఒక నియమవలి చట్ట బద్దంగా ఉద్యోగాలలో నియమించాల్సిన బాధ్యత కలిగిన ఆలయ ఈవో నిబంధనలకు విరుద్ధంగా స్థానికేతరులకు ఉద్యోగం ఇవ్వడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్న రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా పట్టణ యువకులు ఎంతో కాలంగా ఎదురుచూస్తుఆలయ అభివృద్ధి అయితే యువతకు ఉపాధి కలుగుతుందని అని ఎదురుచూస్తున్నారు వీలైనంత త్వరలో ఈ నియమా నియామకాల అవకతవకలపై చర్యలు తీసుకోకపోతే బిజెపి పక్షాన ఆందోళనలను తప్పవని హెచ్చరించారు అలాగే రాజన్న ఆలయం దర్శనాలు నిలిపివేసే సమయంలో వేములవాడ ఎమ్మెల్యే వేములవాడ పట్టణ ప్రజలకు అన్ని పార్టీ నాయకులకు ఓపెన్ స్లాబ్ లో మీటింగ్ ఏర్పాటు చేసి మొన్నటి సంవత్సరం సమ్మక్క జాతర శివరాత్రికి దర్శనం అందిస్తానని మాట ఇచ్చి మొన్న శైలజ రామయ్య ద్వారా వచ్చే సంవత్సరం దర్శనాలు ప్రారంభం అని తెలియపరచడం జరిగింది ఒకటే తెలియజేస్తున్నాం వేములవాడ పట్టణ అభివృద్ధి పేరిట రాజన్నను వేములవాడ ప్రజలకు దూరం చేశారు అభిషేక ప్రియుడైన రాజన్న దర్శనం ఈ శ్రావణం నుంచి వేములవాడ పట్టణ ప్రజలకు దర్శనం అందించినట్లయితే పెద్ద ఎత్తున ఉద్యమాలు నిరసనలు మరోసారి వేములవాడ బందుకు పిలుపునిచ్చి వేముల ప్రజలందరినీ మమేకం చేయడం జరుగుతుందని హెచ్చరించారు అలాగే భీమన్న గుడిలో స్థానికుల దర్శనాలకు ఇబ్బంది కలిగిస్తే కూడా ఊరుకునేది లేదని అన్నారు వీలైనంత త్వరగా కలెక్టర్ గారు చొరవ తీసుకొని అక్రమంగా డ్యూటీలో ఉన్న వారిని గుర్తించి వారికి జాబులు ఇచ్చిన వారి పై చర్యలు తీసుకోకపోతే ఊరుకునేది లేదు అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓ.బి.సి మోర్చా నాయకులు కౌన్సిలర్ కుమ్మరి శంకర్ కౌన్సిలర్స్ చిన్న ముత్యం వంగల శీను నాయకులు కోల కృష్ణస్వామి రేగుల మల్లికార్జున్ పిన్నింటి హనుమన్లు రేగుల శ్రీకాంత్ గుడిసె మనోజ్ చిక్కుడు మల్లేశం అన్నం నరసయ్య రఘుపతి నేరెళ్ల సాయి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



గంభీరావుపేట జూలై 7 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో మంగళవారం సీఎంఆర్ చెక్కుల పంపిణీ చేశారు. దానిలో భాగంగా కొత్తపల్లి గ్రామానికి 1 76,000 వేల రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం ప్రతి పేదవానికి అండగా ఉండే ప్రభుత్వం ప్రజా పాలన రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం మన తెలంగాణ రాష్ట్రంలో చాలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం అని, రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ అలాగే ఎల్ఓసి ద్వారా వైద్యం చేయించుకోవడానికి చెక్కులను పంపిణీ చేయడం చేస్తున్నారని, ప్రజలు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఆజాం మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుర్రం రాజా గౌడ్ ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ ఎలుక రాజు , పెద్దూరు గణేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుకునూరు రాజనర్సు, మేడ కుమార్ ఎండి హేదుల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వన మహోత్సవం కార్యక్రమం...



గంభీరావుపేట జూలై 7 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం "వన మహోత్సవం" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారంగా ప్రతి సంవత్సరం జూలై మొదటి వారంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ వన మహోత్సవ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్.ప్రొఫెసర్. శ్రీమతి. వి.విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ వన మహోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణ సమతుల్యతను మరియు జీవవైవిధ్యాన్ని పరిరక్షించాలని హితవు పలికారు. కళాశాల ఆవరణములో ఈరోజు వృక్ష శాస్త్ర అధ్యాపకులు సూచరణ్ సౌజన్యంతో 30 రకాల మొక్కలను నాటారు. అందులో కొన్ని పూల మొక్కలు మరికొన్ని ఔషధ మొక్కలను కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు కలిసిమొక్కలను నాటడం జరిగింది. ఈ వన మహోత్సవ కార్యక్రమంలో వైస్. ప్రిన్సిపాల్ ప్రభాకర్, ఆంజనేయులు, పాక ధర్మపురి, శ్రావణ్ కుమార్, ఆది విష్ణు, వి వాణి, కెవి. బిక్షమయ్య, బి. శ్రీనివాస్, మనోహర్, కృష్ణ ప్రసాద్, మహేష్, భార్గవి, దీపిక తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 32 ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం....



ఎల్లారెడ్డిపేట జూలై 7 ప్రజా జ్యోతి ఎల్లారెడ్డి పేట మండలం కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మొదట నాయకులు మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అంతర్పుల ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు ఎంఆర్పిఎస్ వ్య వస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదిన ఉత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు స్వీట్లు పంచుకున్నారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి



**కొనరావుపేట, జూలై.7(ప్రజాజ్యోతి)** కోనరావు పేట మండల పరిధిలోని ఎరువులు, విత్తనాలు మరియు పురుగుల మందుల విక్రయ దుకాణదారులను సంబంధిత అధికారులతో కలిసి ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి, తనిఖీ చేశారు. వర్షాకాలం ప్రారంభమైన సేపద్యంలో రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలని దుకాణ యజమానులకు సూచించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలని, కృత్రిమ కొరత సృష్టించడం అధిక ధరలకు విక్రయించడం లేదా నిల్వ ఉంచి అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని దుకాణ నిర్వాహకులకు ఎస్సై ప్రశాంత్ రెడ్డి హెచ్చరించారు. రైతులు తప్పనిసరిగా కొనుగోలు చేసిన ఎరువులకు బిల్లు తీసుకోవాలని ఏవైనా అక్రమాలు గమనిస్తే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని ఎస్ ఐ కే ప్రశాంత్ రెడ్డి, సూచించారు.

# రెండవ సెమిస్టర్ ఫలితాల్లో గాయత్రి కళాశాల విద్యార్థుల ప్రతిభ




**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 6 ప్రజా జ్యోతి;** శాతవాహన విశ్వవిద్యాలయం సోమవారం విడుదల చేసిన రెండవ సెమిస్టర్ ఫలితాల్లో గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. బీటీబీసీ విభాగానికి చెందిన పూదరి దుర్గ భవాని 9.48 ఎస్‌జీపీఏతో ప్రథమ స్థానంలో నిలవగా, బాతుల సుసన్య 9.28, పుట్ట అక్షయ (ఎంఎస్‌టిడీఎస్) 9.12, పుట్ట అశ్వీత (ఎంఎస్‌టిడీఎస్) 9.08, ఠాకూర్ స్నేహిత 8.96, ముత్యాల సౌమ్య 8.96, పంబాల అనుష 8.92 ఎస్‌జీపీఏ సాధించారు. కళాశాల నుంచి మొత్తం 23 మంది విద్యార్థులు 8.0కు పైగా ఎస్‌జీపీఏ సాధించి ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే పట్టుదలతో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జే. రవీందర్, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

# ఈనెల 9న సాయిబాబా దేవాలయంలో 17వ వార్షికోత్సవం

**సుల్తానాబాద్: జులై 7(ప్రజా జ్యోతి)** పట్టణంలోని స్వప్న కాలనీలో వెలసిన శ్రీ గణపతి దత్తాత్రేయ సుప్రభాత శ్రీ శిర్డీ సాయిబాబా దేవాలయంలో 17వ వార్షికోత్సవం, గురుపౌర్ణమి మహోత్సవాలను గురువారం 9న వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్,సభ్యులు తెలిపారు. ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో, పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడంతో పాటు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహక కమిటీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఉదయం 5 గంటలకు కాకడ హారతితో కార్యక్రమాలు ప్రారంభమై గణపతి పూజ, పుణ్యాహవాచనం, సాయిబాబా విశేష అభిషేకం, పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామార్చన, ప్రత్యేక అ-ర్చనలు, హోమాలు, మంగళహారతులు నిర్వహించనున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేయనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు మహామంగళహారతి అనంతరం భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం, సాయంత్రం భజనలు, సత్సంగాలు, సాయిబాబా మహిమలను వివరిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాత్రి శేజ్ హారతితో ఉత్సవాలు ముగియనున్నాయి. గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని



జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ప్రత్యేక పార్కింగ్, తాగునీరు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు సాయినాథుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆయన ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, స్వచ్ఛంద సేవకులు, స్థానిక యువకులు విస్తృతంగా సహకరిస్తున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను కలిగిస్తాయని, ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా హాజరై సాయినాథుని కృపకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**సుల్తానాబాద్, జూలై 7: (ప్రజా జ్యోతి)** ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలోని అంబేద్కర్ కాలనీ 9వ వార్డులో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ గుడుగుల సతీష్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అంబేద్కర్ కాలనీ ప్రజలు ఎన్నాళ్ళుగానో ఎదురుచూస్తున్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు మంజూరు కావడం సంతోషకరమన్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. 9వ వార్డు సభ్యుడు కల్లేపల్లి దేవేందర్ మాట్లాడుతూ కాలనీ ప్రజల అవసరాన్ని గుర్తించి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే కాలనీవాసుల రాకపోకలకు ఎంతో సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మండల సదానందం, రేచవేని శ్రీనివాస్, గాలిపెల్లి రాజమల్లు, కల్లేపల్లి శంకర్, రమేష్, ఎలిగేటి సదానందం, మహేందర్, శ్రీనివాస్, మనోజ్, దేవేందర్, బన్నీ, వినోద్, వడ్లూరి మహేష్, రాజయ్య, నంబయ్యతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు. రోడ్డు నిర్మాణానికి ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు కేటాయించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు అం బేద్కర్ కాలనీవాసులు ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి


## – మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 7 ప్రజాజ్యోతి;** పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ సూచించారు. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు మంగళవారం వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా 13, 27 వార్డులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి విడతలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఆగస్టు మొదటి వారంలోగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. మంజూరు పత్రాలు పొందినప్పటికీ ఇంకా పనులు ప్రారంభించని వారు వచ్చే సోమవారం లోగా నిర్మాణ పనులు ప్రారంభించాలని, లేనిపక్షంలో మంజూరు రద్దయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని, తమకు అందిన ఎన్యుమరేషన్ ఫారాలను సంబంధిత బూత్ స్థాయి అధికారులకు తిరిగి అందజేయాలని కోరారు. అలాగే ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా యజమానులు చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే మున్సిపల్ చట్టాల ప్రకారం జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీకాంత్, సరస్వతి, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బస్సు టైంకి రాదు.. విద్యార్థులు ఇంటికి టైంకి పోరు

– బస్సు కోసం మోడల్ స్కూల్ విద్యార్థుల నరక యాతన.....
– గంటల తరబడి బస్సు కోసం నిరీక్షణ
– ఇంటికి చేరేసరికి రాత్రి... ఆందోళనలో తల్లిదండ్రులు
– బాలికల భద్రతపై పెరుగుతున్న ఆందోళనలు...
– ఫిర్యాదులు చేసినా స్పందించని ఆర్టీసీ అధికారులు...
– విద్యార్థుల చదువుపై తీవ్ర ప్రభావం....
– రవాణా సమస్యతో మానసిక ఒత్తిడికి గురవుతున్న విద్యార్థులు...
–ప్రత్యేక బస్సు ఉన్న ఫలితం శూన్యం...
– ప్రజాప్రతినిధులు స్పందించాలని విజ్ఞప్తి...
– ప్రతిరోజూ ఇదే పరిస్థితి... పరిష్కారం ఎప్పుడు?




**రామడుగు, జూలై (07) ప్రజా జ్యోతి:** రామడుగు మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు ప్రతిరోజూ ఆర్టీసీ బస్సు కోసం గంటల తరబడి నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొంది. పాఠశాల ముగిసిన అనంతరం విద్యార్థులను వారి గ్రామాలకు తీసుకెళ్లాల్సిన ఆర్టీసీ బస్సు సమయానికి రాకపోవడంతో విద్యార్థులు సాయంత్రం నుంచి రాత్రి వరకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు కోసం వేచి ఉండాల్సి వస్తోందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో సాయంత్రం తరగతులు ముగిసిన తరువాత బస్సు కోసం గంటల పాటు ఎదురుచూడాల్సి రావడంతో విద్యార్థులు అలసటకు గురవుతున్నారు. ముఖ్యంగా బాలికలు రాత్రి వేళల్లో ఇళ్లకు చేరుకోవాల్సి రావడంతో భద్రతాపరమైన ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి . విద్యార్థుల కథనం ప్రకారం, ఈ సమస్య కొత్తది కాదని, గతంలో పలుమార్లు ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. సమయానికి బస్సును నడపాలని కోరినా అధికారులు స్పందించడం లేదని వారు వాపోతున్నారు. ఈ సమస్య వల్ల విద్యార్థుల చదువుపై కూడా ప్రభావం పడుతోంది. ఇంటికి ఆలస్యంగా చేరుకోవడంతో హోంవర్క్, స్వయంగా చదువుకునే సమయం తగ్గిపోతోందని, మరుసటి రోజు తిరిగి పాఠశాలకు రావడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థులు పేర్కొంటున్నారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ, విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పాఠశాల ముగిసే సమయానికి అనుగుణంగా ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేయాలని లేదా ప్రస్తుతం నడుస్తున్న బస్సు సమయాలను సవరించాలని కోరుతున్నారు.

## యువజన సంఘాలు సర్ ఓటర్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలి

– పత్రాలను నింపి అధికారులకు సహకరించండి

– ఎమ్మార్వో రాజమల్లు

**రామడుగు, జూలై 07(ప్రజా జ్యోతి)** యువజన సంఘాలు సర్ ఓటర్ రివిజన్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని రామడుగు ఎమ్మార్వో దాసరి రాజమల్లు కోరారు. మంగళవారం రామడుగు మండలంలోని అన్ని గ్రామాల యువజన సంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి బిఎల్ఓ, అధికారులకు యువజన సంఘాలు భాగస్వామ్యం అవ్వాలని, కొత్తగా వచ్చిన సర్ కి సంబంధించినటువంటి పత్రాలను నింపి అధికారులకు సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం యువకులకు నమూనా పత్రాలను వివరించి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ అరుణ్ కుమార్, ఆర్ ఐ రాజ్ కుమార్, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్వార్థ ప్రయోజనాల కోసమే కాళేశ్వరం నిర్మాణం

– ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 7 ప్రజా జ్యోతి;**కాళేశ్వరం ప్రాజెక్టును రైతుల ప్రయోజనాల కోసం కాకుండా స్వార్థ ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఆరోపించారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత నాలుగు రోజులుగా కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రూ. లక్ష కోట్లకు పైగా ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఆశించిన మేర నీటిని అందించడంలో విఫలమైందని, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టుల ద్వారా ఐదేళ్లలో చాలా తక్కువ నీరే ఎత్తిపోశారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని నాగార్జునసాగర్, శ్రీశైలం, ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి, లోయర్ మానేరు, మిడ్ మానేరు తదితర ప్రధాన ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలో నిర్మితమై ఇప్పటికీ పటిష్ఠంగా ఉన్నాయని తెలిపారు. ఎండాకాలంలో నిర్మించిన ప్రాజెక్టులు వానాకాలంలో దెబ్బతినే పరిస్థితి బీఆర్ఎస్ పాలనలో కనిపించిందని, కాళేశ్వరం అందుకు నిదర్శనమని విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు మానుకుని నిర్మాణాత్మక సూచనలు చేయాలని బీఆర్ఎస్ నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్ పై అవగాహన కార్యక్రమం



**గంభీరావుపేట జూలై 7 (ప్రజా జ్యోతి);**గంభిరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలో మంగళవారం రోజున సర్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమం గ్రామ జిపిఓ సురేష్ ఫాన్స్ ను ఎలా నింపాలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మండల ప్రెసిడెంట్ కమ్మరి రాజారాం ఫీల్డ్ అసిస్టెంట్ మల్లారపు అనిల్ కుమార్, ఎర్ర రామన్న గౌడ్, రమేష్ మధుసూదన్ రెడ్డి కూరెల్లి యాదగిరిరెడ్డి, వార్డ్ మెంబర్ బిజిలి దేవయ్య ఎర్ర సంతోష్ గౌడ్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

– మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి ప్రతినిధి జులై 7 ప్రజా జ్యోతి,** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రంగంపల్లి, బస్టాండ్ కూడలిలో ఎమ్మార్పీఎస్ జెండాలను , మండల ఇన్‌చార్జి అంబాల నరేష్ మాదిగ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు పేరుక సాగర్ మాదిగ ఆవిష్కరించారు. అనంతరం ఉద్యమాల పితామహుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ 62వ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కుక్క మల్లేష్ మాదిగ, ఆటో యూనియన్ నాయకులు గాజుల రమేష్, యూసుఫ్, పరుశరాములు, శ్రీనివాసు, మల్లారం కొమురయ్య, శ్రీనివాస్, పేరుక గణేష్, రాజబాబు, పెరిక కనకయ్య ఎనగందుల శంకర్‌తో పాటు ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆశయాలను మరింత బలోపేతం చేస్తూ సామాజిక న్యాయం కోసం ఉద్యమాన్ని కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం




సుల్తానాబాద్ జులై 7 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్ర మంలో, సుల్తానా బాద్ పట్టణంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ 62వ జన్మదిన వేడుకలను కూడా ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ మడిపల్లి దశరథం, మాట్లాడుతూ, సామాజిక న్యాయం కోసం ఎమ్మార్పీఎస్ ఉద్యమం నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. అనంతరం మందకృష్ణ మాదిగ సేవలను కొనియాడుతూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మచ్చ ఎల్లస్వామి గాలిపెల్లి రాజమల్లు, రమేష్, దేవేందర్, మనోజ్, శ్రీనివాస్, వినోద్, అజయ్, ప్రతాప్‌తో పాటు పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి యువకుడి ఆత్మహత్య.



కాల్వ శ్రీరాంపూర్ జులై 7 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని . పెగడపల్లి గ్రామానికి చెందిన . తోట శ్రీనివాస్ 47 .సంవత్సరాల యువకుడు. అనారోగ్యం బాధ భరించలేక జీవితంపై విరక్తి చెంది గడ్డి మందు సేవించాడు .అది గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం కరీంనగర్ లో గల ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు .చికిత్స పొందుతూ మంగళవారం రోజున మృతి చెందాడు. మృతుడికి భార్య శారద. కుమార్తెఅక్షిత .కుమారుడు సాయి ఉన్నారు. భార్య పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పోస్టుమార్గం నిమిత్తం సుల్తానాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ 32 వార్షికోత్సవ వేడుకలు

### -మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



తిమ్మాపూర్ జూలై 7 ( ప్రజా జ్యోతి ) :-కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ జన్మదిన వేడుకలు అలాగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహాత్మానగర్ గ్రామశాఖ అధ్యక్షుడు మహంకాళి మనోహర్ జెండా ఎగరవేసి స్వీట్ లు పంచారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షుడు కన్నం మహేష్, భామండ్ల శ్రీనివాస్,కన్నం అమరేందర్, భామండ్ల నరసింహ,లింగంపల్లి సాయి ప్రకాష్,కన్నం చందు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కన్నం లక్ష్మణ్, కన్నం నరసయ్య,కన్నం మల్లేశం, కొండ్ర రాజు, భామండ్ల రాజు,కాశిపాక రాజ్ కుమార్,కన్నం శివాజీ,భామండ్ల వివేక్ కన్నం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయితో యువకుడు అరెస్ట్



కరీంనగర్ క్రైం, జులై 07, ప్రజాజ్యోతి: కరీంనగర్ రూరల్ పోలీసులు తీగలగుట్టపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో మంగళవారం నిర్వహించిన వాహనాల తనిఖీల్లో గంజాయితో ఓ యువకుడిని అరెస్ట్ చేశారు.పోలీసులను గమనించిన నిందితుడు అనుమానాస్పదంగా అక్కడి నుంచి వెళ్లిపోవడానికి ప్రయత్నించగా అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా అతడి వద్ద గంజాయి లభ్యమైంది.విచారణలో అతడు బట్టి శివ (23), తీగలగుట్టపల్లి సరస్వతి నగర్కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మహారాష్ట్రలోని బల్లార్షా నుంచి సుమారు అర కిలో గంజాయిని కొనుగోలు చేసి కరీంనగర్కు తీసుకువచ్చి చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. ఇప్పటికే కొంత గంజాయిని విక్రయించి నగదు సంపాదించినట్లు, మిగిలిన గంజాయిని విక్రయించేందుకు వచ్చిన సమయంలో పోలీసులకు చిక్కినట్లు తెలిపాడు.నిందితుడి వద్ద లభ్యమైన గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకుని ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించారు.గంజాయి విక్రయాలు,రవాణా,వినియోగంపై కఠిన చర్యలు కొనసాగుతాయని అవసరమైతే పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

## శానిటేషన్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

పెద్దపల్లి, ప్రతినిధి జూలై 7 ప్రజా జ్యోతి: పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య మంగళవారం 30, 34, 15వ వార్డుల్లో పర్యటించి శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల కౌన్సిలర్లు ఆయనను శాలువాతో సన్మానించారు. భూతుబంగ్లా, ఫారన్ మసీదు, చందపల్లి ఎస్ఆర్ఎస్పీ కాలువ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన చైర్మన్ మాట్లాడుతూ, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు సహకారంతో 30, 34వ వార్డుల అభివృద్ధికి రూ. 1.50 కోట్లు, 15వ వార్డు అభివృద్ధికి రూ. 3.33 కోట్లతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. 34వ వార్డులో నాలుగు గల్లీల్లో తాగునీటి సమస్య ఉందని స్థానికులు తెలియజేయగా, మూడు నాలుగు రోజుల్లో పైప్లైన్ మరమ్మతులు పూర్తి చేసి ప్రతి ఇంటికి నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం 15వ వార్డు చందపల్లిలో ఎస్ఆర్ఎస్పీ కాలువపై జరుగుతున్న బీటీ రోడ్డు



పనులను పరిశీలించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ముక్కద్ బేగం, షంషీర్ బేగ్, అశ్రఫ్, పెంజర్ల రాకేష్, మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, శానిటేషన్, వాటర్ సప్లై సిబ్బంది, మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ పంచముఖ శ్రీ రామ సాయి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు

### – హాజరైన మేయర్ కోలగాని శ్రీనివాస్



తిమ్మాపూర్, జులై 7 ( ప్రజాజ్యోతి ):- కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్, అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ, శ్రీ రామ సాయి దేవాలయ16వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం రోజున అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి,శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాల్లో భక్తులు అశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా వేద పండితులు తిరునగిరి వెంకటాద్రి స్వామి, తిరునగిరి హర్షవర్ధన్ ఆధ్వర్యంలో ఉదయం నుంచే విశేష పూజా కార్యక్రమాలు ప్రత్యేక హోమం,అభిషేకాలనుశాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ దేవాలయ వార్షికోత్సవ వేడుకలకు మేయర్ కోలగాని శ్రీనివాస్ హాజరై, ఆలయంలోని దైవ సన్నిధిలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ బాధ్యులు మేయర్ కోలగాని శ్రీనివాస్ ను సత్కరించారు. వేద పండితులు మేయర్ శ్రీనివాస్ కు ఆశీర్వచనం అందించారు. అలాగే వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ కుంట రాజేందర్,మహాత్మా నగర్ గ్రామ సర్పంచ్ పొన్నాల సంపత్ ను ఆలయ కమిటీ సన్మానించింది. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలిరావడంతో దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. భక్తులందరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు తగు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని అత్యంత భక్తిపూర్వకంగా నిర్వహించారు.

ఈ వార్షికోత్సవ వేడుకలు ఆధ్యాత్మిక శోభతో విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య, గడప శేఖర్, సిరిపురం శ్రీనివాస్, సల్ల రాజయ్య,సల్ల మల్లేశం,సుధాకర్ రెడ్డి, మృత్యుంజయం, బండి కుమార్,బూట్ల కరుణాకర్,కొట్టాల శ్రీనివాస్,చిందం అంజి, చిందం మనోహర్ ,మధు, కొత్తూరి శ్రీనివాస్ , సిద్దయ్య లతోపాటు మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల ఫీజులపై కాంగ్రెస్ నిర్లక్ష్యం...

### –బూట్ పాలిష్తో బీఆర్ఎస్వీ వినూత్న నిరసన....

### –విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు – కంచర్ల రవి గౌడ్...

సిరిసిల్ల టౌన్ జులై 07(ప్రజాజ్యోతి): విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ వద్ద బూట్ పాలిష్ చేసి వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడి 28 నెలలు గడిచినా విద్యార్థులకు రావాల్సిన నిధులను విడుదల చేయకపోవడం బాధాకమన్నారు. ఫీజులు చెల్లించలేక పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చదువును కొనసాగించేందుకు పలువురు పార్ట్టైమ్ ఉద్యోగాలు చేస్తూ విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోందని



ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడితే సహించబోమని, విద్యార్థులను ఏకం చేసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని కంచర్ల రవి గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మచ్చే శ్రీనివాస్, సదుల శేఖర్, బాల్యాల ప్రవీణ్, బక్కని వేణు యాదవ్, దడికేరాజు, రాజేష్, అదిల్, యశ్వంత్, ఎండి అమన్, వంశీ, లోకేష్, ఎండి జుమీర్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్




కరీంనగర్ క్రైం,జులై 07,ప్రజాజ్యోతి: తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో 3వ జోనల్ లెవల్ పోలీస్ డ్యూటీ మీట్--2026 మంగళవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఈ డ్యూటీ మీట్ జూలై 7, 8 తేదీల్లో నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. జోన్-3 పరిధిలోని కరీంనగర్, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన మొత్తం 91 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ఈ పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. వీరిలో కరీంనగర్ నుంచి 24 మంది, సిద్దిపేట నుంచి 19 మంది, రాజన్న సిరిసిల్ల నుంచి 21 మంది, కామారెడ్డి నుంచి 13 మంది, మెదక్ నుంచి 14 మంది ఉన్నారని వివరించారు. పోలీసు సిబ్బందిలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించడం, శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై అవగాహన పెంచడం, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేలా తీర్చిదిద్దడమే డ్యూటీ మీట్ లక్ష్యమని సీపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శాస్త్రీయ దర్యాప్తు, యాంటీ సబోటేజ్ చెక్, డాగ్ స్క్వాడ్, కంప్యూటర్ అవగాహన, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని మళ్లీ జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. పోటీల్లో విజేతలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహకాల ప్రకారం బంగారు పతక విజేతలకు రూ. 3 లక్షలు, మూడు అడ్వాన్స్ ఇన్‌క్రిమెంట్లు, వెండి పతక విజేతలకు రూ. 2 లక్షలు, రెండు అడ్వాన్స్ ఇన్‌క్రిమెంట్లు, కాంస్య పతక విజేతలకు రూ. 1 లక్ష, ఒక అడ్వాన్స్ ఇన్‌క్రిమెంట్‌తో పాటు జట్టు విజేతలకు నగదు ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ డ్యూటీ మీట్‌ను కేవలం పోటీగా కాకుండా వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకునే అవకాశంగా భావించి, క్రమశిక్షణ, అంకితభావంతో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చాలని సీపీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్ జి, వేణుగోపాల్, వెంకట స్వామి, ఇతర జిల్లాల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## అల్మాస్పూర్ గుడి దొంగలు దొరికారు....

### ఇద్దరు అరెస్టు బైక్ స్వాధీనం.... ఎస్సై రాహుల్ రెడ్డి



ఎల్లారెడ్డిపేట జులై 7 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్పూర్ గ్రామ పరిధిలో గల ఎల్లమ్మ గుడి ,మల్లన్న గుడిలోనే గత బుధవారం గుర్తు తెలియని దొంగలు తాళం పగల కొట్టి పుస్తే మట్టెలు మరియు ఉండి డబ్బులను దూసుకెళ్లారని దరఖాస్తు ఇచ్చిన విషయం తెలిసినదే ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి కేసు దర్యాప్తు చేస్తూ ఊరడి కుషుడు 20 సంవత్సరాలు బుడిగ జంగం అనుపురం గ్రామానికి చెందిన వ్యక్తి ఇంకో మైనర్ వ్యక్తి కలిసి అట్టి దొంగతనానికి పాల్పడ్డారని దర్యాప్తులో తేలగా వారిని పట్టుకుని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపాల్సినట్టు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.

## సర్ ప్రక్రియను పరిశీలించిన ఉపసర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి



తిమ్మాపూర్ జూలై 7 ( ప్రజాజ్యోతి ):- కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామంలో సర్ ప్రక్రియలో భాగంగా బిఎల్వోలు చేస్తున్నటువంటి పనితీరును మహాత్మానగర్ గ్రామ ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి మంగళవారం పరిశీలించారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవగాహనా కలిగించాలని తెలిపారు,ఆయనతో పాటు వార్డు మెంబర్ గంగరాజం, గూడా కమలాకర్,బిఎల్ఓ లు చెట్టి పద్మ, అంబికా,కవిత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సైదాపూర్ మండలం అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాంఖడే



సైదాపూర్, జూలై 7, (ప్రజాజ్యోతి) సైదాపూర్ మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ శ్రీమతి అశ్విని తానాజీ వాంఖడే గారు ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండలంలోని ఆకునూరు గ్రామంలోని కేజీబీవీ పాఠశాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. అక్కడ డి.ఎం.ఎఫ్.టి నిధుల నుండి రూ. 32 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల పనులను, అలాగే నాబార్డ్ నిధుల ద్వారా చేపట్టిన డార్మెటరీ నిర్మాణ పనుల పురోగతిని ఆమె పరిశీలించారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా, పాఠశాలలోని తరగతి గదికి వెళ్ళిన శ్రీమతి అశ్విని తానాజీ వాంఖడే, అక్కడ విద్యార్థినిగా మారి ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠాలను ఎంతో ఆసక్తిగా, శ్రద్ధగా వినడం విశేషం. విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, వసతులపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం, సైదాపూర్ మండలం ఎలబోతారం గ్రామాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్, గౌరవ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ చొరవతో డి.ఎం.ఎఫ్.టి నిధుల నుండి మంజూరైన 'జిమ్'ను స్వయంగా పరిశీలించారు. గ్రామస్థులకు, క్రీడాకారులకు అందుబాటులోకి రానున్న ఈ జిమ్ సదుపాయాలను మెరుగుపరచడంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో స్థానిక అధికారులు, జుజ్ ంఅఅంఎ, జుజ్యూ=, జనార్ధన్ గారు, ఎంపిడిఓ యాదగిరి, ఎవతీ, ఐఎ.జుజు. శ్రీకాంత్,ూవ. జూతీ ప్రిన్సిపల్ శ్రీమతి రజిత, నమిండ్ల రవీందర్ సర్పంచ్ ఎలాబోతారం, పంచాయతీ కార్యదర్శులు మహంకాళి హరీష్, స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాషబోయిన రవీందర్, పాఠశాల సిబ్బంది, మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దేవంపల్లి విండో చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రొంటాల



తిమ్మాపూర్ జులై 7 (ప్రజాజ్యోతి):- మానకొండూర్ మండలం దేవంపల్లి సింగిల్ విండో చైర్మన్ గా పచ్చునూరు గ్రామానికి చెందిన రొంటాల లక్ష్మారెడ్డి మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోపాటు డైరెక్టర్లుగా కొమ్మిడి సత్తిరెడ్డి,బాలగోని మల్లయ్య,సోమిడి మల్లయ్య,పిట్టల సంపత్,గోపు స్వప్న, వరాహాల చారి, గాడిచెర్ల కొమురయ్య, గుండా ప్రశాంత్, రేవెల్లి ఎల్లయ్య, వెల్మారెడ్డి సత్యనారాయణ రెడ్డి, నల్లెంగి ఐలయ్య, ఆరెల్లి నర్సమ్మ కూడా ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా రొంటాల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, సహకార సంఘ అభివృద్ధికి పారదర్శకంగా పనిచేస్తామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు, విత్తనాలు, రుణాలు, ఇతర సహకార సేవలను సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సంఘం అభివృద్ధికి డైరెక్టర్లు, సభ్యులు, రైతులతో సమన్వయంగా పనిచేస్తూ ప్రతి రైతుకు సహకార సంఘం సేవలు అందుబాటులో ఉండేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ముఖ్యకార్యనిర్వహణాధికారి మల్లికార్జున్ రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, ఎం అశోక్, మాతంగి సహదేవ్, మద్రి కుమారస్వామి,గొల్లెన కొమురయ్య, తోట శ్రీనివాస్, కనకం అశోక్, ఎడ్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## జైసేవాలాల్ తండాలో శీతల భవాని పూజలు...



ఎల్లారెడ్డిపేట జూలై 7 (ప్రజా జ్యోతి )ఎల్లారెడ్డిపేట మండలంలోని జై సేవాలాల్ తండా, గుండారం,కృష్ణనాయక్ తండ,దేవునిగుట్ట తండా ,లలో శీతల భవాని అమ్మవారికి పూజలువర్షాలు కురవాలని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ మహిళలు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం అందించడంలో కార్మికుల పాత్ర కీలకం...

- ఎంఈఓ రంగనాథ శర్మ
- మధ్యాహ్న భోజన కార్మికులకు ఉచిత వైద్య శిబిరం...



రామడుగు, జూలై 07(ప్రజా జ్యోతి) విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం వండి అందించడంలో మధ్యాహ్న భోజన కార్మికుల పాత్ర ఎంతో కీలకమైనదని రామడుగు ఎంఈఓ రంగనాథ శర్మ కొనియాడారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్మికులు బిపి, షుగర్, తదితర పరీక్షలను చేయించుకున్నారు. అనంతరం వైద్యుల సూచనలను తీసుకున్నారు. ఇట్టి వైద్య శిబిరంలో 60 మంది మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నట్లు ఎంఈఓ రంగనాథ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రంగనాథ శర్మ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల ఆరోగ్యం బాగుంటేనే విద్యార్థులకు మెరుగైన సేవలు అందించగలరని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఇటువంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నజియా ఫాతిమా, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సహకార అర్బన్ బ్యాంక్ పీఐసీ కమిటీ బాధ్యతల స్వీకరణ

- ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు పాత కమిటీ యథావిధిగా కొనసాగింపు
- పర్సన్ ఇన్ ఛార్జ్ (పీఐసీ) కమిటీ చైర్మన్‌గా గడ్డం విలాస్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ



కరీంనగర్ టౌన్ జూలై 7( ప్రజా జ్యోతి ) కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ పర్సన్ ఇన్-ఛార్జ్ (పీఐసీ) కమిటీ చైర్మన్‌గా గడ్డం విలాస్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ సహకార ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు ఎన్నికలకు ముందు ఉన్న పీఐసీ కమిటీని యథావిధిగా కొనసాగించాలని ఉత్తర్వులు జారీ కావడంతో కమిటీ అధికారికంగా బాధ్యతలు చేపట్టింది. కమిటీ సభ్యులుగా మడుపు మోహన్, లక్ష్మణ్ రాజు, విద్యాసాగర్, సందీప్, ముక్క భాస్కర్, ముల లక్ష్మి, షామియోద్దీన్, మంగి రవీందర్, నాగుల సతీష్, మార్క రాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ప్రధాన కార్యనిర్వాహక అధికారి నునుగొండ శ్రీనివాస్, శాఖ మేనేజర్ ఎలుక సుధాకర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల అక్రమ రవాణా నియంత్రించేందుకు పోలీస్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు...

- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే...







సిరిసిల్ల టౌన్ జూలై 07(ప్రజాజ్యోతి): నకిలీ విత్తనాలను విక్రయించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని, తరచూ ఇటువంటి కేసుల్లో పట్టుబడే వారిపై పీడీ యాక్ట్ అమలు చేస్తామని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మంగళవారం రోజున సిఐ శ్రీనివాస్, పోలీసు సిబ్బంది, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ టీమ్ లు ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎరువుల, విత్తనాల, పురుగుమందుల స్టాక్ రిజిస్టర్స్, విక్రయ రికార్డులు, లైసెన్సులు, నిల్వలు, బిల్ రసీదులను పరిశీలించి మొదలగు అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లాలో నకిలీ విత్తనాల అక్రమ రవాణా, విక్రయాలను అడ్డుకోవడానికి, పోలీస్ , వ్యవసాయ అధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. గతంలో నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, వారియొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనించడం జరుగుతుందని, నకిలీ విత్తనాలు కలిగి ఉన్నా, అమ్మిన, రవాణా చేసిన వ్యక్తుల పై పీడీ యాక్ట్ చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. రాబోవు నెల రోజులు చాలా కీలకమని జిల్లాలో ఒక్క రైతుకు కూడా నకిలీ విత్తనాలతో మోసపోకుండా చూసే బాధ్యత వ్యవసాయ అధికారులు పోలీసు అధికారులు పై ఉంటుందని, జిల్లాలో ఉన్న ఫర్టిలైజర్ షాప్, సీడ్స్ షాప్స్ పై నిఘా ఉంచి నకిలీ విత్తనాల విక్రయాలను, రవాణాను అరికట్టడం జరుగుతుందన్నారు. రైతులు సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ షాప్ నుండి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. జిల్లా ప్రజలకు, రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందులు అమ్ముతున్నారని సమాచారం ఉంటే పోలీస్ వారికి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# బాలనగర్ 15వ వార్డు రెడ్డి సంఘం కమ్యూనిటీ భవన స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో కుల సంఘాల అభివృద్ధి: పుల్కం రాజు
- రెడ్డి సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం
- ప్రభుత్వ విప్ ప్రత్యేక చొరవతో వేములవాడలో 52 భవనాల మంజూరు
- అన్ని సామాజిక వర్గాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణమే ధ్యేయం: చైర్మన్ పుల్కం రాజు



వేములవాడ, జూలై, 7: ప్రజాజ్యోతి. వేములవాడ పట్టణంలోని 15వ వార్డు బాలనగర్‌లో ప్రతిపాదిత రెడ్డి సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణ స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆయన ఈ పర్యటన చేపట్టారు. భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన అనంతరం, అక్కడి స్థల సేకరణ, సరిహద్దుల అంశాలపై రెడ్డి సంఘం నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా బాలనగర్ రెడ్డి సంఘం సభ్యులతో చైర్మన్ మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాల సంక్షేమానికి, ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ, సహకారంతోనే వేములవాడ పట్టణంలో ఇప్పటివరకు వివిధ కుల సంఘాల కోసం రికార్డు స్థాయిలో 52 కమ్యూనిటీ భవనాలకు నిధులు మంజూరు లభించిందని ఆయన వివరించారు. ఇందులో భాగంగానే బాలనగర్ రెడ్డి సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి కూడా నిధులు మంజూరయ్యాయని సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిరంతర తోడ్పాటుతో పట్టణంలో అన్ని కుల సంఘాల భవన నిర్మాణాలకు అవసరమైన స్థల సేకరణ, నిధుల విడుదల ప్రక్రియలను వేగంగా పూర్తి చేస్తున్నామని చైర్మన్ పేర్కొన్నారు. బాలనగర్ రెడ్డి సంఘ భవన నిర్మాణానికి సంబంధించిన అన్ని అనుమతులు దాదాపు చివరి దశకు చేరుకున్నాయని, త్వరలోనే భూమిపూజ నిర్వహించి పనులను శరవేగంగా ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో పట్టణంలో మిగిలిపోయిన అన్ని సామాజిక వర్గాలకు కమ్యూనిటీ భవనాలు నిర్మించి ఇస్తామని, ప్రతి వర్గం సామాజికంగా, ఆర్థికంగా ఎదిగేందుకు మున్సిపాలిటీ తరఫున పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్,ద్విచక్రవాహనాలు దొంగలు అరెస్ట్,వేములవాడ వీర ప్రసాద్



**వేములవాడ,జులై,7:ప్రజాజ్యోతి.** వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అంతర్ జిల్లా స్థాయిలో సెల్‌ఫోన్‌లు ద్విచక్రవాహనాలను దొంగతనం చేస్తున్న ఇద్దరు నింది తులను వేములవాడ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి, వారిని జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించినట్లు ఇన్‌స్పెక్టర్ వీర ప్రసాద్ తెలిపారు. తేదీ 07.07.2026 న వేములవాడ టౌన్ పరిధిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా, వారు కరీంనగర్‌కు చెందిన దుర్గం సాయి కృష్ణ (23 సంవత్సరాలు) మరియు లివిన్‌కే సల్మాన్ (25 సంవత్సరాలు)లిగా గుర్తించారు. విచారణలో నిందితులు కరీంనగర్ మరియు వేములవాడ ప్రాంతాల్లో సెల్‌ఫోన్‌లు, మోటార్ సైకిళ్ల మరియు ఇతర వస్తువుల దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు. వీరి వద్ద నుండి ఒక దొంగిలించిన హీరో స్ప్లెండర్ మోటార్ సైకిల్ (నెం. ఏ.పి. 15 ఏ ఎస్ 2592)లితో పాటు మొత్తం 5 సెల్‌ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు దొంగిలించిన వస్తువులను విక్రయించి, వచ్చిన డబ్బును మద్యం సేవించడం మరియు ఇతర విలాసాలకు ఖర్చు చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ శ్రీ వీర ప్రసాద్ మాట్లాడుతూ, ప్రజలు తమ ఇళ్లకు తాళాలు వేయకుండా బయటకు వెళ్లకూడదని, విలువైన వస్తువులను నిర్లక్ష్యంగా ఉంచవద్దని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. గతంలో ఈ ఇద్దరి నిందితులపై కరీంనగర్ మరియు కొత్తపెల్లి పోలీస్ స్టేషన్లో దొంగతనం మరియు గంజాయి కేసులో నమోదు అయి జైలు కూడా వెళ్ళినారు అంతర్ జిల్లా సెల్‌ఫోన్, ద్విచక్ర వాహన దొంగలను అరెస్ట్ చేసి, దొంగిలించబడిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడంలో విశేష కృషి చేసిన ఎస్ఐ శ్రీ రామ్మోహన్, పీసీ గోపాల్, పీసీ ఖాజా ఇమ్రానుద్దీన్, పీ.సీ. సల్మాన్ లను ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, వేములవాడ శ్రీ వీర ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు.

# రామగుండంలో ప్రతి నిరుపేదకు పక్కా ఇల్లు

## : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

## ...ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన రెండు రోజుల్లో పూర్తి చేయాలి

## ...గుడిసె రహిత నగరమే లక్ష్యంగా అధికారులకు దిశానిర్దేశం



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 07 ప్రజాజ్యోతి;** రామగుండం నియోజకవర్గంలో పేద ప్రజలందరికీ పక్కా ఇళ్లు మంజూరు చేయడమే లక్ష్యమని, ఇందుకోసం రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీతో కలిసి ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ గృహ వసతి కల్పించే దిశగా చేపడుతున్న చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ఉన్న ఎల్-1 (ఔ1), ఎల్-2 (ఔ2) దరఖాస్తులను గెజిటెడ్ అధికారులు రాబోయే రెండు రోజుల్లోనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మొదటి, రెండవ దశల్లో ఇందిరమ్మ కమిటీల నుంచి అందిన జాబితాను చాలా జాగ్రత్తగా, సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యతను వివరిస్తూ, ప్రస్తుతానికి గుడిసెల్లో నివసిస్తున్న వారికి మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు. నగరాన్ని గుడిసెలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ఉద్దేశమని, ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా చూడాలని కోరారు. నిబంధనల ప్రకారం దరఖాస్తులను పరిశీలించి, ఎల్-2 జాబితాలో ఉన్న అర్హులను ఎల్-1కు పంపడం ద్వారా అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ రాజేశ్వర్, ఆర్డీవో గంగయ్య, ఈ. డి. యం. కవిత,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెగడపల్లిలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




పెగడపల్లి,జూలై 7(ప్రజా జ్యోతి): పెగడపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ జెండా గద్దె వద్ద మండల ఇన్‌చార్జి సుంకే దుర్గాప్రసాద్ జెండా ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక న్యాయం, మాదిగ హక్కుల పరిరక్షణ, ఎస్సీ వర్గీకరణ సాధన లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ మూడు దశాబ్దాలుగా నిరంతర ఉద్యమం సాగించిందని తెలిపారు. ఉద్యమ స్ఫూర్తిని ప్రతి కార్యకర్త కొనసాగిస్తూ సామాజిక సమానత్వ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నాయకులు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఉద్యమ విజయాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచులు మోకెనపల్లి గోపాల్, ఎల్కటూరి రవి, మాజీ ఎంపీటీసీ బొమ్మన స్వామి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పెగడపల్లి మండల అధ్యక్షుడు దీకొండ మహేందర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శనిగరపు కాంత, మండల నాయకులు రాచర్ల భూమయ్య, సురేష్, శీను, అంజయ్య, ఎల్లయ్యతో పాటు పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన పోలీసులు :సిఐ వెంకటేష్....



**ఎల్లారెడ్డిపేట జులై 7 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో వ్యవసాయ ఫర్టిలైజర్ షాపులను తనిఖీ నిర్వహించారు కల్తీ విత్తనాలు అమ్మకుండా జాగ్రత్త వహించాలని రైతుకు విత్తనాలు కొన్న వెంటనే బిల్లులు రాసీదులు ఇవ్వాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ ఎస్ఐ రాహుల్ రెడ్డి పాల్గొన్నారు.

# సదర్ పెద్దమనిషికి సన్మానం..



**రామడుగు, జులై 9 (ప్రజా జ్యోతి)** రాముడు మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం నూతన సదర్ పెద్ద మనిషిగా రాగం లచ్చయ్య ఎన్నికైన సందర్భంగా సర్పంచ్ ఎండి మోయిన్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నా వంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఎటువంటి సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల విక్రయాలపై అప్రమత్తం.. ఎరువులు, విత్తనాల దుకాణాల తనిఖీ



**ముస్తాబాద్, జులై 7 ( ప్రజా జ్యోతి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు ముస్తాబాద్ ఎస్సై జ్యోతి ఆధ్వర్యంలో మంగళవారం ఆవునూర్, ముస్తాబాద్ గ్రామాల్లోని ఎరువులు, విత్తనాల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించవద్దని దుకాణ యజమానులను హెచ్చరించారు. అధికారిక అనుమతులు, లైసెన్సులు, నిల్వలు, విక్రయ రికార్డులను పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జ్యోతి స్పష్టం చేశారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులనే రైతులకు విక్రయించాలని సూచించారు. అలాగే రైతులు కూడా అధికారిక లైసెన్స్ కలిగిన దుకాణాల నుంచే విత్తనాలు కొనుగోలు చేసి, తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాల విక్రయాలపై ప్రభుత్వం, అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్న నేపథ్యంలో ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

– ఉద్యమ నిర్మాత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు నిర్వహణ



ధర్మారం,జూలై 7(ప్రజా జ్యోతి):ధర్మారం మండల కేంద్రంలోని గౌతమ బుద్ధ ఫంక్షన్ హాలులో మంగళవారం ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) 32వ ఆవిర్భావ దినోత్సవం,ఉద్యమ నిర్మాత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ మండల కో–కన్వీనర్ నెరువట్ల అభిలాష్,మండల ఇన్‌చార్జి మద్దునాల మల్లేశం ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమం ప్రారంభంలో నాయకులు కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ స్వీట్లు పంచుకున్నారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి మాట్లాడుతూ,సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడుతున్న ఉద్యమ నాయకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల హక్కుల సాధన,ఎస్సీ వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా నిరంతర పోరాటం సాగించి, చివరకు వర్గీకరణ సాధించడం దేశ చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిందని పేర్కొన్నారు.సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ సంఘటితంగా పనిచేయాలని,ఉద్యమ స్ఫూర్తిని యువత ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ, ఉద్యమ లక్ష్యాల సాధనలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించారని, భవిష్యత్తులో కూడా సామాజిక న్యాయం కోసం ఉద్యమం కొనసాగుతు ందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఇరుగురాల మహేష్,దూడ ప్రియాంక––తిరుపతి,ఏఎంసీ డైరెక్టర్ కాంపల్లి రాజేశం, సామాజిక కార్యకర్త సుంచు మల్లేశం,వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల గౌరవ అధ్యక్షులు గుమ్మడి రమేష్,గంగయ్య,నాయకులు గాజుల లక్ష్మణ్,శాతరాజుల సుమన్,బొల్లి అరుణ్, బానోతు తిరుపతి నాయక్, కళ్లెపెల్లి మహేష్,రత్నం, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

## కాల్వ శ్రీరాంపూర్. గంగారం. గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



కాల్వ శ్రీరాంపూర్ జూలై 7 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు గంగారం గ్రామాల్లో. ఎమ్మార్పీఎస్. 32వ ఆవిర్భావ దినోత్సవ. వేడుకలను మంగళవారం రోజున ఘనంగా నిర్వహిం చారు. జెండా ఎగరవేశారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు. అంబాల రాజేందర్. సర్పంచ్ రేకుల జ్యోతి రఘు. ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు మేడి అశోక్. ఎమ్మార్పీఎస్ నాయకులు తాండ్ర కృష్ణ. పాల శంకర్. తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీనిధి రుణాల పంపిణీ, రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలి:

– జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

–మన స్త్రీనిధి యాప్ వినియోగాన్ని విస్తృతం చేయాలి

–రుణాల దుర్వినియోగం, మోసాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, మండల ఏపీఎంలతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూలై –07 (ప్రజాజ్యోతి) స్త్రీనిధి రుణాల పంపిణీ, రికవరీ, మన స్త్రీనిధి యాప్ వినియోగం రుణాల దుర్వినియోగం, మోసాలపై కఠిన చర్యలు తీసుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. స్త్రీనిధి ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలకు అందిస్తున్న రుణాల పంపిణీ, రికవరీ, రుణాల దుర్వినియోగంపై తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, మండల ఏపీఎంలతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారతకు స్త్రీనిధి తోడ్పడుతుందని, సంఘాలకు అవసరమైన రుణాలు సకాలంలో అందేలా చూడడంతో పాటు, మండలాల వారీగా పనితీరు నిరంతరం సమీక్షిస్తూ లక్ష్యాల సాధనకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, మహిళల ఆర్థికాభివృద్ధికి స్త్రీనిధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.113 కోట్ల వార్షిక రుణ లక్ష్యం కేటాయించబడిందని, లక్ష్య సాధనలో వెనుకబడిన మండలాలపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హత కలిగిన స్వయం సహాయక సంఘాలను గుర్తించి వేగంగా రుణాలు మంజూరు చేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు జిల్లాలో రికవరీ శాతాన్ని పెంచడంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జీరో రికవరీ ఉన్న స్వయం సహాయక సంఘాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. సంబంధిత మండల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సంఘాలతో సమావేశాలు నిర్వహించి, బకాయిల వసూళ్లపై అవగాహన కల్పించాలని సూచించారు. రుణాల దుర్వినియోగం, మోసాలకు సంబంధించిన కేసులపై నిర్లక్ష్యం ప్రదర్శించకుండా, చట్టపరమైన చర్యలు తీసుకుని, వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాల ఉత్పత్తి, గొర్రెల పెంపకం, బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీ, మదర్ యూనిట్లు, క్యాంటీన్లు, పీఎంఎఫ్ఎంఈ, గృహ మరమ్మతులు, రూఫ్‌టాప్ సోలార్, ఈ–బైక్‌లు, ఈ–ఆటోలు వంటి జీవనోపాధి కార్యక్రమాలకు అర్హులైన సంఘాలను ప్రోత్సహించి మరింత మందికి రుణాలు అందేలా చూడాలని సూచించారు. మన స్త్రీనిధి మొబైల్ యాప్ వినియోగాన్ని విస్తృతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి స్వయం సహాయక సంఘ సభ్యురాలు యాప్‌ను వినియోగించేలా అవగాహన కల్పించాలని, యాప్ ద్వారా రుణ వివరాలు, ఈఎంఐలు, చెల్లింపులు, పొదుపు వివరాలు, బీమా సమాచారం తదితర సేవలను సులభంగా పొందవచ్చని తెలిపారు. ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా పశు సంవర్ధక శాఖ రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సహకార శాఖ అధికారి రామకృష్ణ, మత్స్య శాఖ అధికారి సౌజన్య, పంచాయితీ అధికారి జయశీల, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, డీపీఎంలు, ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ సర్వే ప్రక్రియను మరింత వేగవంతంగా నిర్వహిచాలి

కరీంనగర్ కార్పొరేషన్, జూలై 7(ప్రజా జ్యోతి):–
నగర వ్యాప్తంగా కొనసాగుతున్న 'ఎస్ఐఆర్ సర్వే ప్రక్రియను మరింత వేగవంతంగా పకడ్బందీగా చేపట్టాలని నగరపాలక సంస్థ కమీషనర్ ( ఈఆర్ఓ) ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆర్డీవో షర్మీలా, రెవెన్యూ అధికారులతో కలిసి బూత్ లెవల్ సూపర్ వైజర్లు, మానిటరింగ్ అధికారులు, ఆపరేటర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. బూత్ వైజ్ గా సాగుతున్న ఎస్ ఐఆర్ సర్వే పురోగతి, ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, క్షేత్ర స్థాయి పరిశీలన, ఓటర్ల వివరాల ఆన్ లైన్ నమోదు ప్రక్రియ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పలు సూచనలు చేస్తూ... మానిటరింగ్ అధికారులు, సూపర్ వైజర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా ఈఆర్ఓ మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.... నగరపాలక సంస్థ పరిదిలో ప్రత్యేక ఓటర్ల సవరణ మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా... పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా బిఎల్ఓలు, సూపర్ వైజర్లు, మానిటరింగ్ అధికారులు చర్యలు తీస్కోవాలన్నారు. సర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని... మానిటరింగ్ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. నేటితో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియను ప్రతి బిఎల్ఓ 100 శాతం పూర్తి చేసేలా చూడాలన్నారు. సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాల డేటాను ఆన్ లైన్ డేటా ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వాటిని వెంటనే



తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలని సూచించారు. డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి రోజు ఒక్కొక్క బిఎల్ఓ 10 ఎన్యుమరేషన్ ఫారాల డేటాను ఎంట్రీ చేసేలా చర్యలు తీస్కోవాలన్నారు. మానిటరింగ్ అధికారులు ప్రతి రోజు రిపోర్టు సేకరించి అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ ఆయాజ్, డిప్యూటీ కమీషనర్ ఖాదర్ మొహియుద్దీన్, ఎమ్మార్వో రాజేష్, వెంకట లక్ష్మీ, నర్సింహారావు, ఎలక్షన్ డీటీ సంపత్, బిఎల్ఓ సూపర్ వైజర్లు, మానిటరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీదిదీపాల నిర్వహణ సక్రమంగా ఉండాలి




**కరీంనగర్ కార్పోరేషన్, జులై 7(ప్రజా జ్యోతి ):-**"వీదిదీపాల నిర్వహణ సక్రమంగా చేపట్టి" నగర ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీస్కోవాలని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో సోమవారం ఎలక్ట్రసిటీ, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బందితో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. వీదిదీపాల నిర్వహణ వాటి సమస్యల పరిష్కారం, విద్యుత్ బిల్లుల తగ్గింపు, పవర్ కెపాసిటీ నియంత్రణ, వీదిదీపాల ఆన్ ఆఫ్, టైమింగ్స్, నగరంలోని హైలాండ్ జంక్షన్లు, డివిజన్ల పార్కుల అధునీకరణ తదితర ప్రధానాంశాల పై సుదీర్ఘంగా చర్చించారు. నగరంలో మౌలిక వసతుల కల్పన, విద్యుత్ ఆదా, వీధిదీపాల సమర్థవంతమైన నిర్వహణ పై పలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్బంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.... నగరంలో నూతనంగా నిర్మాణం చేసిన ఐసీసీసీ, ఐడిఎస్ఎంటీ, పద్మానగర్ వెజ్‌డనాన్ వెజ్ మార్కెట్, ఎంపిఎస్ పార్కులకు సంబంధించిన పవర్ కెపాసిటీ నియంత్రణ చేపట్టి... విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీస్కోవాలన్నారు. నగర వ్యాప్తంగా డివిజన్ల వారిగా ఎలక్ట్రసిటీ సిబ్బంది వీది దీపాల నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. వీదిదీపాల నిర్వహణ ను ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎక్కడైనా లైట్లు వెలగకపోతే వెంటనే గుర్తించి సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు. నగరపాలక సంస్థకు విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించేందుకు పవర్ కెపాసిటి తగ్గింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అనవసర విద్యుత్ వినియోగాన్ని అరికట్టి, బిల్లులు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పగటిపూట వీధిదీపాలు వెలగకుండా, సాయంత్రం వేళల్లో సరైన సమయానికి ఆన్ అయ్యేలా ఆటోమేటిక్ టైమర్ల నిర్వహణను నిరంతరం తనిఖీ చేయాలన్నారు. నగర వ్యాప్తంగా ఓల్డ్ పోల్స్ ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి... వాటి వివరాలను అందించేలా జవానులకు ఆదేశాలు జారీ చేయాలని అదనపు కమీషనర్ సువార్తను సూచించారు. రహదారులు, అంతర్గత రోడ్లలో ఓల్డ్ పోల్స్ ను విద్యుత్ శాఖ అధికారులు, నగరపాలక సంస్థ అధికారులు సమన్వయంతో తరలించేలా చర్యలు తీస్కోవాలన్నారు. సవరన్ స్ట్రీట్ లో గల షెటర్స్ ను సందర్శించి... ప్రతి షాపును ఓపెన్ చేయించి.. అగ్రిమెంట్ అయిందా లేదా తెలుసుకోవాలన్నారు. సంబంధిత షాపుల విద్యుత్ బిల్లుల సమస్యలను వెంటనె పరిష్కరించాలని ఆదేశించారు. నగరంలోని అన్ని హైలాండ్ జంక్షన్లను, డివిజన్ల వారిగా పార్కులను పర్యవేక్షించి... లైటింగ్, సివిల్ స్ట్రక్చర్, ఫౌంటెన్, గ్రీనరీ లాంటి అన్ని రకాల సమస్యలను గుర్తించాలన్నారు. జంక్షన్లను, పార్కుల అధునీకరణ మరమ్మతు పనుల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. వివిధ గ్రాంట్లలో సీసీ రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టే చోట అమృత్ పథకంలో మంచి నీటి పైపులైన్ లేకుంటే అలాంటి చోట మంచి నీటి పైపులైన్ పనులకు ప్రణాళికలు సిద్దం చేయాలని ఆదేశించారు. నగర ప్రజలకు వీధిదీపాల పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని... భాధ్యతాయుతంగా విధులను నిర్వర్తించాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కమీషనర్లు ఆయాజ్, సువార్త, డిప్యూటీ కమీషనర్లు ఖాధర్ మొహియుద్దీన్, వేణు, ఇంచార్జ్ ఈఈ లచ్చిరెడ్డి, డీజల్, ఏఈలు, ఎలక్ట్రసిటీ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# ఒంటరి మహిళపై దాడి చేసి చైన్ స్నాచింగ్‌కు యత్నం..

## 24 గంటల్లోనే నిందితుడి అరెస్ట్
## చల్లూరులో ఘటన..
## సెల్‌ఫోన్, సైకిల్ ఆధారంగా నిందితుడిని గుర్తించిన వీణవంక పోలీసులు..
## కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలింపు



**వీణవంక, జూలై 7 (ప్రజాజ్యోతి)**వీణవంక మండలం చల్లూరు గ్రామంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళపై దాడి చేసి ఆమె మెడలోని బంగారు పుస్తెల తాడును అపహరించేందుకు ప్రయత్నించిన కేసును వీణవంక పోలీసులు వేగంగా ఛేదించారు. ఘటన జరిగిన 24 గంటల్లోనే నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

**పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం**

చల్లూరు గ్రామానికి చెందిన వేముల పద్మ (45), భర్త వైకుంఠం, ఈ నెల 6వ తేదీ సాయంత్రం సుమారు 4:30 గంటల సమయంలో ఇంట్లో ఒంటరిగా ఉన్నారు. ఈ విషయం గమనించిన ఓ వ్యక్తి దొంగతనం చేయాలనే ఉద్దేశంతో ఇంట్లోకి ప్రవేశించి ఆమె మెడ పట్టుకుని బలవంతంగా బంగారు పుస్తెల తాడును లాక్కునేందుకు ప్రయత్నించాడు. బాధితురాలు ధైర్యంగా ప్రతిఘటించడంతో నిందితుడు ఆమె ముఖం, కడుపుపై దాడి చేసి గాయపరిచాడు. ఆమె గట్టిగా కేకలు వేయడంతో సమీపంలో ఉన్న కుమార్తె శాముల నవ్యశ్రీ (24), మరిది శాముల సంపత్ (38) అక్కడికి పరుగెత్తుకుని వచ్చారు. కుటుంబ సభ్యులు రావడం గమనించిన నిందితుడు భయపడి తాను వచ్చిన సైకిల్, సెల్‌ఫోన్‌ను సంఘటనా స్థలంలోనే వదిలిపెట్టి పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన వీణవంక పోలీసులు సంఘటనా స్థలంలో లభించిన సెల్‌ఫోన్‌తో పాటు ఇతర ఆధారాలను పరిశీలించి నిందితుడిని వీణవంక మండలం ఎల్బాక (ఘనముక్ల) గ్రామానికి చెందిన పిల్లి సదయ్య (45), కొమురయ్య కుమారుడిగా గుర్తించారు. ప్రత్యేక బృందాలు నిందితుడి కోసం గాలింపు చేపట్టి మంగళవారం అతడిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ఆవుల తిరుపతి వెల్లడించారు. ఈ సందర్భంగా మహిళలు ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా లేదా ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై సూచించారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

**– కమీషనర్ (ఈఆర్ఓ) ప్రఫుల్ దేశాయ్**



**కరీంనగర్ కార్పొరేషన్, జులై 7(ప్రజాజ్యోతి ):-**
అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా యంత్రాంగం పని చేస్తుందని కమీషనర్ (ఈఆర్ఓ) ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో భాగంగా మంగళవారం కరీంనగర్ నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ప్రఫుల్ దేశాయ్ భాగస్వాములయ్యారు. కార్పోరేషన్ పరిధిలోని తన నివాసంలో వ్యక్తిగత, కుటుంబ వివరాలను ఎన్యుమరేషన్ దరఖాస్తు ఫారంలో స్వయంగా నమోదు చేసి....సంబంధిత బూత్ లెవెల్ అధికారికి అందించారు. ప్రతి ఒక్కరు బిఎల్ఓ అందించిన ఎన్యుమరేషన్ దరఖాస్తు ఫారంలో స్వయంగా ఎవరికి వారు క్లుప్తంగా వివరాలను నమోదు చేసి... తిరిగి అందించాలని సూచించారు. ప్రత్యేక ఓటర్ల సవరణ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తయ్యేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఓటర్ల సవరణ జాబితాలో మార్పులు, చేర్పుల ప్రక్రియతో పాటు మరణించిన వారి పేర్లను తొలగించడం, ఒకే ఇంటి నంబరుపై ఉన్న డూప్లికేట్ ఓట్లను గుర్తించి తొలగించే ప్రక్రియకు ప్రతి ఒక్కరు భూత్ లెవల్ అధికారులకు సహాకరించి... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. 18 ఏళ్ల వయస్సు నిండిన ప్రతి యువతీ యువకులు ఓటరుగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు.

# మంథని సింగిల్ విండో సీఈవో అశోక్ గుండెపోటుతో మృతి



**మంథని, జూలై 07 (ప్రజాజ్యోతి):** మంథని సింగిల్ విండో సీఈవో మామిడాల అశోక్ కుమార్ (48) గుండెపోటుతో మృతి చెందారు. మంగళవారం కార్యాలయం విధులు నిర్వహిస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో హుటాహుటిన అశోక్ కుమార్ ను కరీంనగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. ఓదెల మండలం పోత్కపల్లికి చెందిన ఆయన గోదావరిఖనిలో తండ్రి ఉద్యోగరీత్యా విద్యాభ్యాసం పూర్తి చేసి మంథనిలో గత 10 సంవత్సరాలుగా పైగా సహకార సంఘం సీఈఓ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అందరితో కలివిడిగా ఉంటూ సేవలందించే అశోక్ కుమార్ ఆకస్మిక మరణం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సహచరులను తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. కాగా బుధవారం గోదావరిఖని లోని తిరుమల నగర్ లో ఆయన గృహం నుంచి అంత్యక్రియలు ప్రారంభమవుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## శాస్త్రీయ యాజమాన్యంతో మామిడి దిగుబడుల పెంపు సాధ్యం

**– జిల్లా ఉద్యానవన శాఖ**



రాయికల్, జూలై 07 (ప్రజా జ్యోతి)
రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో మామిడి సాగుపై జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. గత నాలుగేళ్లుగా మామిడి దిగుబడులు తగ్గడంతో రైతులు తోటలను తొలగించే పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి కట్ట లత మాట్లాడుతూ శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా మామిడి దిగుబడులను గణనీయంగా పెంచుకోవచ్చని రైతులకు సూచించారు. పంట కోత పూర్తయిన 15 రోజుల తర్వాత నుంచి జూలై నెలాఖరు వరకు కొమ్మల కత్తిరింపులు చేపట్టాలని, తోట మధ్యలో నిలబడినప్పుడు సూర్యరశ్మి కనీసం 50 శాతం మేర నేలపై పడేలా చెట్లను తీర్చిదిద్దాలని తెలిపారు. కత్తులు, గొడ్డళ్లు కాకుండా రంపంతోనే కత్తిరింపులు చేయాలని, అనంతరం కత్తిరించిన భాగాలపై బోర్డో పేస్ట్ పూయాలని సూచించారు.
కాండం పురుగుల నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. క్లోరోపైరిఫాస్ కలిపి కాండంపై పిచికారీ చేయాలని, బిందు సేద్యం ద్వారా నీటి యాజమాన్యం చేపట్టాలని వివరించారు. ప్రతి చెట్టుకు ఒకటి లేదా రెండు డ్రిప్ లైన్లను చెట్టు నుంచి ఐదు అడుగుల దూరంలో ఏర్పాటు చేసి అవసరమైన మేర నీటిని అందించాలని రైతులకు సూచించారు. మామిడి తోటల సంరక్షణ, శాస్త్రీయ సాగు విధానాలు, దిగుబడుల పెంపునకు అనుసరించాల్సిన మెళకువలపై అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## శీతల భవాని మాతకు బంజారా గిరిజనుల ప్రత్యేక పూజలు



రాయికల్, జూలై 07 (ప్రజా జ్యోతి) రాయికల్ మండలంలోని చింతలూరు గ్రామంలో బంజారా గిరిజనులు తమ సాంప్రదాయ పండుగ అయిన శీతల భవాని మాత ఉత్సవాలను మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం పెద్దపూస మొదటి మంగళవారం రోజున ఈ పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని గిరిజన పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా శీతల భవాని మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, పశువులకు ఎలాంటి రోగాలు రాకుండా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు. అనంతరం భక్తులు ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోత్ వనిత--రమేష్ నాయక్, బాపురావు నాయక్, రెడ్డి నాయక్, రాజు నాయక్, శ్రీనివాస్ నాయక్, సురేందర్ నాయక్, గంగాధర్ నాయక్, తిరుపతి నాయక్, బలరాం నాయక్, మహిళలు, గ్రామ పెద్దలు, గిరిజనులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దారి దోపిడీ కేసు ఛేదించిన జమ్మికుంట పోలీసులు

**– విధులకు ఆటంకం కలిగించిన ముగ్గురు నిందితుల అరెస్టు**
**– రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం**
**– పరారీలో ఉన్న మరో ముగ్గురి కోసం గాలింపు**



జమ్మికుంట, జూలై 7 (ప్రజాజ్యోతి ): జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామ శివారులో జరిగిన దారి దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. హుజూరాబాద్ ఏసీపీ మాధవి తెలిపిన వివరాల ప్రకారం, మానేరు అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు ఏర్పాటు చేసిన కోరపల్లి చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు శ్రావణ్, దేవేందర్‌ల విధులకు ఆటంకం కలిగించి, వారిపై దాడికి పాల్పడిన విలాసాగర్ గ్రామానికి చెందిన రాచపల్లి ప్రశాంత్, రాచపల్లి సమ్మయ్య, రాచపల్లి రాజులను అరెస్టు చేశారు. ఘటన సమయంలో పోలీసుల విధులను అడ్డుకుంటూ ఇసుక రవాణాను ఆపవద్దంటూ దౌర్జన్యానికి పాల్పడిన నిందితులు, అక్కడి ఘటనను వీడియో తీస్తున్న దొగ్గల రాజును వెంకటేశ్వర్లపల్లి గ్రామపంచాయతీ సమీపంలో అడ్డగించి తీవ్రంగా కొట్టి అతని ద్విచక్ర వాహనాన్ని అపహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సైదాబాద్ క్రాస్ వద్ద ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు ఏసీపీ తెలిపారు. వారి వద్ద నుంచి రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని, పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితుల కోసం గాలింపు చేపట్టినట్లు వెల్లడించారు. అరెస్టయిన వారిపై రౌడీషీట్ కూడా తెరవనున్నట్లు తెలిపారు.

**అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు:**
మానేరు పరిసర ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ మాధవి హెచ్చరించారు. ట్రాక్టర్లను సీజ్ చేయడంతో పాటు డ్రైవర్లు, యజమానులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. యువత అక్రమయ కార్యకలాపాలకు దూరంగా ఉండి మంచి మార్గాన్ని ఎంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్, ఎస్ఐలు రమేష్ గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# 15 రోజుల శిశువును విక్రయించిన కేసు ఛేదన

**– శిశువును తల్లికి సురక్షితంగా అప్పగించిన ధర్మారం పోలీసులు**

ధర్మారం,జూలై 7(ప్రజా జ్యోతి):ధర్మారం మండలంలోని బోట్లవనపర్తి గ్రామానికి చెందిన రెడపాక రమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 15 రోజుల పసికందు విక్రయానికి సంబంధించిన కేసును పోలీసులు ఛేదించి,శిశువును సురక్షితంగా గుర్తించి తల్లికి అప్పగించారు. ధర్మారం ఎస్ఐ ఎం. ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, రెడపాక రమ భర్త అశోక్ తన బావమరిది దూడ మహేష్, దూడ రాజవ్వ,బోట్లవనపర్తి గ్రామానికి చెందిన కల్లెపెల్లి లింగయ్య,కల్లెపెల్లి రాజయ్యలతో కలిసి శిశువును ఆసుపత్రికి తీసుకెళ్తున్నామని చెప్పి ఇంటి నుంచి తీసుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం కాలువల రవి అనే వ్యక్తి సహకారంతో శిశువును శ్రీరాంపూర్ కాలనీ నస్పూర్ కు చెందిన సుదర్శన్ దంపతులకు రూ. 2 లక్షలకు విక్రయించినట్లు ఆరోపించారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు శిశువును సురక్షితంగా గుర్తించారు. అనంతరం అవసరమైన చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసి పసికందును తల్లి రెడపాక రమకు అప్పగించినట్లు ఎస్ఐ ఎం. ప్రవీణ్ కుమార్ తెలిపారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఆయన వెల్లడించారు.

# వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఎస్ఐఆర్‌పై బీఎల్ఓలతో సమీక్ష

**సమావేశం నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**
**ఎస్ఐఆర్ విధులు నిర్వహిస్తున్న బిఎల్ఓ లకు ఓటర్లు అందరు సహకరించాలి: చైర్మన్ పుల్కం రాజు**



వేములవాడ,జూలై,7:ప్రజాజ్యోతి. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధికారులకు సూచించారు. మంగళవారం వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ లోకేష్‌తో కలిసి బీఎల్ఓలతో ఎస్ఐఆర్ పురోగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బీఎల్ఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రతి ఓటరికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని తెలిపారు. ప్రజల్లో ఎలాంటి అపోహలు, సందేహాలకు తావులేకుండా సరైన సమాచారాన్ని అందించడం బీఎల్ఓలు, బీఎల్ఏలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ పార్టీల ఉమ్మడి బాధ్యత అని పేర్కొన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ విధులు నిర్వహిస్తున్న బీఎల్ఓలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా స్థానిక కౌన్సిలర్లు లేదా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో ఇప్పటివరకు ఎస్ఐఆర్ కార్యక్రమం ఎంత శాతం పూర్తయిందనే విషయంపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మిగిలిన ప్రక్రియను కూడా పకడ్బందీగా పూర్తి చేసి, ప్రతి అర్హుడైన ఓటరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని చైర్మన్ పుల్కం రాజు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కమిషనర్ లోకేష్, మేనేజర్ సంపత్ రెడ్డి, బిఎల్ఓ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యం.. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా

**రాయికల్, జూలై 07 (ప్రజా జ్యోతి)** రాయికల్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు జెండా ఆవిష్కరించి ఉద్యమ ప్రస్థానాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమాన హక్కులు, ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ మూడు దశాబ్దాలుగా నిరంతరం పోరాటం చేస్తోందని అన్నారు. ఉద్యమ ఆశయాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లి, బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ, ఉద్యమ బలోపేతానికి ఐక్యంగా కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బెక్కెం వెంకటేష్, మారంపెల్లి సాయికుమార్, లింగంపల్లి సుభాష్, లింగంపల్లి రాజేష్, లక్ష్మీనర్సయ్య, ధోనకంటి రాజేందర్, లింగంపల్లి గంగాధర్, అగ్గిమల్ల రాంప్రసాద్, సుంకె గంగరాజం, మారంపెల్లి గంగాధర్, బొమ్మేన ప్రకాష్, కండ్లపెల్లి శేఖర్, నల్ల నరేందర్ తదితరులు పాల్గొని ఎమ్మార్పీఎస్ ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు.



## జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ తప్పనిసరిగా అమలు చేయాలి

### – ఎంఈఓకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) వినతి



**రాయికల్, జూలై 07 (ప్రజా జ్యోతి)**
జగిత్యాల జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాలను మండలంలోని అన్ని గుర్తింపు పొందిన ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో కచ్చితంగా అమలు చేసి, అక్రిడిటేషన్ కలిగిన వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 2026--27 విద్యా సంవత్సరానికి 50 శాతం ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు చేపట్టాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే--ఐజేయూ) నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం రాయికల్ మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి (ఎంఈఓ) శ్రీపతి రాఘవులకు వినతిపత్రం అందజేశారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఇటీవల జారీ చేసిన ప్రొసీడింగ్స్ ప్రకారం జిల్లాలోని గుర్తింపు పొందిన ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న అక్రిడిటేషన్ కలిగిన వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 2026--27 విద్యా సంవత్సరానికి 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని ఆదేశించిన విషయాన్ని నాయకులు గుర్తు చేశారు. అయితే మండలంలోని కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఈ ఆదేశాల అమలుపై స్పష్టత లేకపోవడంతో జర్నలిస్టు కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని మండల అధ్యక్షుడు గుర్రాల వేణుగోపాల్ తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా ఉన్న జర్నలిస్టులు ప్రజలకు నిరంతరం సమాచారాన్ని చేరవేస్తూ కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి కుటుంబాల విద్యా భారం తగ్గించేందుకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. మండలంలోని అన్ని గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు జిల్లా కలెక్టర్ ప్రొసీడింగ్స్‌ను వెంటనే తెలియజేసి, అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ పూర్తిస్థాయిలో అమలయ్యేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంఈఓను కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రధాన కార్యదర్శి నాగమల్ల శ్రీకర్, జిల్లా ఈసీ సభ్యుడు నాగిరెడ్డి రఘుపతి, ఉపాధ్యక్షుడు వాసరి రవి, సహాయ కార్యదర్శి గంగాధరి సురేష్, కార్యవర్గ సభ్యులు వాసం లింబాద్రి, అందె రంజిత్, ఎద్దండి జితేందర్, పాత్రికేయులు ఎనుగంటి రవి, ఉరుమడ్ల సంజీవ్ పాల్గొన్నారు.

## 32 ఏళ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం.. సామాజిక న్యాయ పోరాటానికి మరో మైలురాయి

**జగిత్యాల రూరల్, జూలై 7 (ప్రజాజ్యోతి):**
సామాజిక న్యాయం, సమాన హక్కుల సాధనే లక్ష్యంగా మూడు దశాబ్దాలుగా ఉద్యమం సాగిస్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా జగిత్యాల జిల్లా ఇంచార్జ్ నక్క సతీష్ మాదిగ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణతో పాటు సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నక్క సతీష్ మాదిగ మాట్లాడుతూ, 1994 జూలై 7న కేవలం 13 మంది యువకులతో ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం నేడు దేశవ్యాప్తంగా అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందన్నారు. రిజర్వేషన్ల అంశంతో పాటు పేద చిన్నారులకు ఉచిత గుండె శస్త్రచికిత్సలు, వికలాంగుల హక్కుల పరి ఈ కార్యక్రమంలో ధర్మారం సర్పంచ్ పరమల సుమలత మల్లేష్, సట్టా నరసయ్య, సట్టా శేఖర్, నీలం గంగారాం, ఈదుల రాములు, నక్క లక్ష్మణ్, నలవాల గంగారాం, నక్క లక్ష్మయ్య
తదితరులు పాల్గొన్నారు.



## హరితహారం మొక్కల పంపిణీ



కథలాపూర్, జులై 7(ప్రజాజ్యోతి): మండలంలోని తాండ్రియాలలో హరితహారం కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించాలని గ్రామ ప్రజలకు సూచించారు. పర్యావరణ పరిరక్షణకు హరితహారం కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగ శివాని రంజిత్, ఉప సర్పంచ్ అల్లూరి జనార్దన్, కార్యదర్శి రవీందర్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పచ్చదనం పెంపే లక్ష్యంగా హరితహారం



**కథలాపూర్, జులై 7(ప్రజాజ్యోతి):** కథలాపూర్ మండలంలోని దుంపేట గ్రామంలో మంగళవారం హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గృహావరణ (హోమ్‌స్టెడ్) మొక్కలను గ్రామ ప్రజలకు పంపిణీ చేయడంతో పాటు రహదారుల వెంట అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టారు. అదనపు డీఆర్డీఓ మదన్మోహన్, జిల్లా పంచాయతీ అధికారి కలిసి కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. గ్రామంలో పచ్చదనం పెంపొంది చేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అధికారులు పిలుపునిచ్చారు. గ్రామాన్ని హరితమయం చేయడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఎంపీడీఓ శంకర్, గ్రామ సర్పంచ్ రమేష్, పంచాయతీ కార్యదర్శి, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో స్పాట్ అడ్మిషన్లు

**మేడిపల్లి, జూలై 7:** ప్రజా జ్యోతి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 2026–27 విద్యా సంవత్సరానికి 6, 8, 9 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నాగసుధారాణి తెలిపారు. ఆసక్తి గల విద్యార్థుల తల్లిదండ్రులు 81061 92791 నంబర్‌ను సంప్రదించి ప్రవేశాల వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## డ్రైనేజీ వివాదం హత్యకు దారి...
## నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష

రాయికల్, జూలై 07 (ప్రజా జ్యోతి)
రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2022లో జరిగిన హత్య కేసులో నిందితుడికి జగిత్యాల 1వ అదనపు జిల్లా & సెషన్స్ న్యాయస్థానం యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఈ మేరకు న్యాయమూర్తి శ్రీమతి జి. సునీత రవీంద్ర రెడ్డి మంగళవారం తీర్పు వెలువరించారు. కేసు వివరాల ప్రకారం.. రాయికల్ మండలంలోని కట్కాపూర్ గ్రామానికి చెందిన పిట్టల గోపాల్‌కు, బాధితుడు అంకయ్య కుటుంబంతో డ్రైనేజీ కాలువలో వర్షపు నీటితో వచ్చిన చెత్త విషయంలో తరచూ వివాదాలు జరుగుతుండేవి. ఈ క్రమంలో 2022 ఆగస్టు 29న మరోసారి ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా, ఆగ్రహానికి గురైన గోపాల్ సమీపంలో ఉన్న కర్రతో అంకయ్య తలపై బలంగా దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన అంకయ్యను కుటుంబ సభ్యులు మొదట రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ 2022 ఆగస్టు 30న అంకయ్య మృతి చెందాడు మృతుడి కుమార్తె ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాయికల్ పోలీసులు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితుడి పై పటిష్టమైన సాక్ష్యాధారాలు సేకరించి న్యాయస్థానంలో సమర్పించడంతో, నిందితుడు పిట్టల గోపాల్ (44)కు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ. 5,000 జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన అప్పటి రాయికల్ ఎస్ఐ పి. కిరణ్ కుమార్, జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వై. కృష్ణ కుమార్, ప్రభుత్వ తరపున సమర్థంగా వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిట్ల నర్సయ్య, సీఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ నరేష్, సీఎంఎస్ కానిస్టేబుల్ రాజును జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ అభినందించారు.

## మినీ ఫంక్షన్ హాల్ కోరుతూ మంత్రికి అంబేద్కర్ సంఘ సభ్యుల వినతి



(కోరుట్ల రూరల్, ప్రజా జ్యోతి, జూలై 7)కోరుట్ల మండలంలోని మోహన్‌రావుపేట గ్రామంలోని అంబేద్కర్ సంఘానికి (మాదిగ సంఘం) మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను సంఘం సభ్యులు కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు మినీ ఫంక్షన్ హాల్ అవసరాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వినతిని సానుకూలంగా పరిశీలిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.
ఈ సందర్భంగా తమ వినతికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, గ్రామ సర్పంచ్ సరికెల్ల లతిక నరేష్‌లకు అంబేద్కర్ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు శనిగారపు వినోద్, శనిగారపు రాజయ్య, నల్ల గంగరాజం, లింగంపల్లి చిన్న నర్సయ్య, మంతెన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం నుంచి సాగు నీరు విడుదల చేయాలి

**– లేని పక్షంలో ఉద్యమం బీఆర్ఎస్ నాయకులు**



బుగ్గారం జులై 07(ప్రజాజ్యోతి ): రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరసనగా బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సూచనలతో మంగళవారం బుగ్గారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ మాజీ అధ్యక్షుడు గాలిపెల్లి మహేష్ మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రస్తుతం గోదావరిలో వృథాగా సముద్రంలో కలుస్తున్న నీటిని ఎత్తిపోసి రైతులకు సాగునీరు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పాలనా వైఫల్యంతో ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శించారు. కన్నేపల్లి పంప్‌హౌస్‌లో మోటార్లను వెంటనే ప్రారంభించి రైతులకు సకాలంలో నీటిని అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మోటార్లను ఆన్ చేసి నీటిని అందించే కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. మాజీ మండల యువజన అధ్యక్షుడు కట్ట రాజేందర్ మాట్లాడుతూ, జూలై నెల వచ్చినప్పటికీ రైతులకు సాగునీరు అందకపోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు. గోదావరిలో పుష్కలంగా నీరు ప్రవహిస్తున్నా దానిని ఎత్తిపోసి రైతులకు అందించే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వద్ద చేపడుతున్న పనుల వల్ల ప్రాజెక్టు ప్రతిష్ఠ దెబ్బతింటోందని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే వృథాగా పోతున్న నీటిని వినియోగించి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. విలేకరుల సమావేశంలో మాజీ మండల అధ్యక్షుడు గాలిపెల్లి మహేష్, కట్ట రాజేందర్, ప్రవీణ్, రహమాన్, విజయలక్ష్మి, పాదం సత్తన్న, దాసరి లచ్చయ్య, బిసగోని తిరుపతి, మంత్రి రమేష్, కల్లెం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్. ఐ. ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**– బి. ఎల్. వో. ల ఇంటింటి ఫారాల పంపిణీని పరిశీలించిన**
**–గ్రామ సభల ద్వారా రీ–సర్వే పనులు వేగవంతం చేయాలి**
**జాతీయ రహదారి భూసేకరణ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత**



మేడిపల్లి జూలై 7,(ప్రజా జ్యోతి)జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో కొనసాగుతున్న రీ సర్వే మరియు సర్ ప్రక్రియతో పాటు కోరుట్ల ఆర్డీవో కార్యాలయంలోని జాతీయ రహదారి (చీం) భూసేకరణ పనులను జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని అన్నారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు.
అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూసర్వే–రీ సర్వే సందర్భంగా మేడి పెల్లి మండలంలోని దమ్మన్న పేట గ్రామంలో భూముల రీ–సర్వేకు సంభందించిన అవగాహన సదస్సు ( గ్రామ సభ) నిర్వహించారు. భూమి రీ – సర్వే చేయుటలో చట్టం పరిధిలో వున్నా సర్వే కార్యాక్రమాల గురించి, సర్వే చేయు పని విదానాల గురించి ఇట్టి గ్రామ సభలో గ్రామ రైతులకు మరియు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం జాతీయ రహదారి విస్తరణకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. భూసేకరణ ప్రక్రియలో ప్రభుత్వం నిర్ణయించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ, అర్హులైన భూ యజమానులకు ఎలాంటి జాప్యం లేకుండా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, భూమి కొలతల ఏ. డి కిషన్ ప్రసాద్, తహసీల్దార్, ఎంపిడివో, సంబంధిత సిబ్బంది, బీఎల్‌వోలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధులు రాకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలి

రాయికల్, జూలై 07 (ప్రజా జ్యోతి)
పశువులకు వ్యాధులు రాకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని ఇటిక్యాల గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని తెల్లజాతి పశువుల్లో ముద్ద చర్మవ్యాధి లంపి స్కిన్ వ్యాప్తి చెందకుండా ఉండేందుకు 178 పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పశువులకు వ్యాధులు రాకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని, లక్షణాలు కనిపిస్తే



వెంటనే పశు వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, పశు వైద్య సిబ్బంది మహమ్మద్ అజమ్ ఖాన్, పశు వైద్య గణాంక సహాయకులు, పాడి రైతులు సిరికొండ సాయికిరణ్, ఎల్లేటి రవికుమార్, ఊట్నూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చందోలి కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా చింతల రమేష్

గొల్లపెల్లి జులై 07 ప్రజాజ్యోతి జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం చందోలి గ్రామంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపెల్లె గంగన్న జనరల్ సెక్రటరీ జెల్ల అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ యువజన శాఖ మండల అధ్యక్షులు పురంశెట్టి గౌతం రాజ్ ల ఆధ్వర్యంలో చందోలి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ యువజన శాఖ నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ ఎన్నికల కార్యక్రమంలో గ్రామ సర్పంచి జక్కుల పావని దస్తగిరి ఉప సర్పంచి గంగాధర్ మాజీ సర్పంచ్ నారాయణ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనగా నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా చింతల రమేష్ జనరల్ సెక్రెటరీగా అచ్చ రమేష్ వైస్ ప్రెసిడెంట్లుగా నూకల లింగయ్య మామిడి చందు గోవిందుల నరసయ్య జెల్ల రాజయ్య వైనీ ప్రభాకర్ సెక్రటరీలుగా జెల్ల మహేష్, చింతం రాజు రేగుల రాజేశం ఎనగందుల గంగాధర్ దొనకొండ మహేష్ గౌరవ సలహాదారులుగా పల్లెర్ల నారాయణ చింత అశోక్ జక్కుల లక్ష్మీరాజం అంకతీ తిరుపతి ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షునిగా జక్కుల నరేష్ వైస్ ప్రెసిడెంట్ గా దొనకొండ శ్రీనివాస్ బీసీ సెల్ ప్రెసిడెంట్ గా బెక్కం కృష్ణ మహిళా విభాగం అధ్యక్షురాలుగా అచ్చే రజిత మైనారిటీ మెంబర్ గా



ఎండి అల్లబక్ష్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా అచ్చే శ్రావణ్ వైస్ ప్రెసిడెంట్లుగా జిల్లా రాకేష్ చట్పల్లి సతీష్ జనరల్ సెక్రటరీగా గోవిందుల మధు మరియు గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్లుగా దొనకొండ సాయిబాబా జిల్లా భరత్, ఎలుక మధుకర్ మామిడాల సాయిరాం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు తమ ఎన్నికకు సహకరించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ కు స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ చందోలి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు అహర్నిశలు కృషి చేస్తామని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని సంయుక్తంగా ప్రకటించారు

# భారతీయ సంస్కృతిని విద్యార్థులకు చేరువ చేసిన కథక్–

### –ఒడిస్సీ నృత్య ప్రదర్శన

### -- బుగ్గారం జడ్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్పిక్ మాకే ఆధ్వర్యంలో కార్యక్రమం



బుగ్గారం, జూలై 7 (ప్రజాజ్యోతి): భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, శాస్త్రీయ కళలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు స్పిక్ మాకే సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం బుగ్గారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కథక్, ఒడిస్సీ శాస్త్రీయ నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ కథక్ నృత్య కళాకారిణి త్రిప్తి సన్వాల్ మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కథక్ నృత్యంతో పాటు ఒడిస్సీ నృత్య కళాకారిణి తులికా రెడ్డి ప్రదర్శనలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ, 1977లో డాక్టర్ కిరణ్ సేథ్ స్థాపించిన స్పిక్ మాకే లాభాపేక్షలేని యువజన సంస్థ అని తెలిపారు. భారతీయ శాస్త్రీయ సంగీతం, నృత్యం, యోగా, ధ్యానం, వారసత్వ కళలను విద్యార్థులకు పరిచయం చేయడం సంస్థ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాలను పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో భారతీయ శాస్త్రీయ కళల పట్ల ఆసక్తి, అవగాహన పెంపొందించడమే ఉద్దేశమని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఏకాగ్రత, సృజనాత్మకత, క్రమశిక్షణతో పాటు భారతీయ సంస్కృతిపై గౌరవ భావాన్ని పెంపొందించడంలో దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు జన్మంచి శ్రీనివాస్, సీఆర్‌పీ పురుషోత్తం, ఉపాధ్యాయులు శ్రీలత, రవి ప్రసాద్, సతీష్, అశోక్, రంగ శ్రీనివాస్, కృష్ణకుమారి, అతియా కౌసర్, విజయలక్ష్మి, పీఈటీ అరుణ్, నాగరాజు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బీర్ పూర్ లో ఇసుక ట్రాక్టర్ల పట్టివేత: ఎస్సై సబ్బాని రాజు వివరణ ఇదే!



బీర్‌పూర్, జూలై 7 (ప్రజా జ్యోతి):జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలో ఆరు ఇసుక ట్రాక్టర్లను పోలీసులు పట్టుకోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. మండల కేంద్రంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు ఆరు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని బీర్ పూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ పట్టివేతపై తొలుత కొంత గోప్యత నెలకొన్నప్పటికీ, మీడియా ప్రతినిధుల ప్రశ్నకు బీర్ పూర్ ఎస్సై సబ్బాని రాజు అధికారికంగా స్పందిస్తూ వివరణ ఇచ్చారు.

**రోడ్డు నిర్మాణ పనులకేనా? ఎస్సై ఏమన్నారంటే..**

ట్రాక్టర్ల పట్టివేతపై ఎస్సై సబ్బాని రాజు మాట్లాడుతూ.. ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న మాట వాస్తవమేనని స్పష్టం చేశారు. అయితే, ఆ వాహనాల యజమానులు తాము ఏదో రోడ్డు నిర్మాణ పనుల నిమిత్తం ఈ ఇసుకను తరలిస్తున్నామని, అందుకు సంబంధించిన ప్రభుత్వ అనుమతి పత్రాలు తమ వద్ద ఉన్నాయని తెలిపినట్లు ఎస్సై పేర్కొన్నారు.

**డాక్యుమెంట్లు ఉంటేనే విడుదల.. లేదంటే కేసు!**

వాహన యజమానుల సమాధానంపై ఎస్సై స్పందిస్తూ.. రేపటి (బుధవారం) వరకు వారికి సమయం ఇచ్చామని చెప్పారు. అనుమతి పత్రాలను పరిశీలించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయన్నారు. ఒకవేళ వారు సరైన డాక్యుమెంట్లు చూపిస్తే నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకుంటామని, లేనిపక్షంలో ఇసుక అక్రమ రవాణా కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సబ్బాని రాజు స్పష్టం చేశారు. దీంతో ఈ ఆరు ట్రాక్టర్ల వ్యవహారంలో రేపు ఏం జరగబోతుందనేది ఆసక్తికరంగా మారింది.



# అధిక ధరలకు ఎరువుల విక్రయం



మేడిపల్లి జూలై 7 ప్రజా జ్యోతి ఉమ్మడి మేడిపల్లి, భీమారం మండలాల్లో ప్రైవేట్ ఫర్టిలైజర్ దుకాణాల్లో ఎరువులను అధిక ధరలకు విక్రయి స్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. సహకార సంఘాల్లో తగినంత ఎరువులు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ దుకాణాలను ఆశ్రయిస్తున్న రైతుల నుంచి ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువ వసూలు చేస్తున్నట్లు తెలిపారు. రూ. 1,350 ధర ఉన్న డీఏపీ బస్తాను దాదాపు రూ. 2 వేల వరకు విక్రయిస్తున్నారని, కొనుగోలు చేసిన ఎరువులకు రసీదులు కూడా ఇవ్వడం లేదని వాపోయారు. ఈ విషయమై భీమారం వ్యవసాయ అధికారి ఇల్లెందుల కీర్తికుమారిని సంప్రదించగా ప్రైవేట్ ఫర్టిలైజర్ దుకాణాల వ్యవహారాలతో తమకు సంబంధం లేదని తెలిపారు. మేడిపల్లి వ్యవసాయ అధికారి మహ్మద్ అలీ మాట్లాడుతూ ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ స్పందిస్తూ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలని, అధిక ధరలకు విక్రయించినట్లు తేలితే ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సంబంధిత దుకాణాల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.